# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in

సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 195 | పేజీలు : 08 | శనివారం | 25-07-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad




పార్టీ మార్పు వార్తలపై

## మల్లారెడ్డి క్లారిటీ

- మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నారంటూ జోరుగా ప్రచారం
- ఆ ప్రచారంలో నిజం లేదన్న మల్లారెడ్డి
- కేటీఆర్ ను సీఎంగా చూడటమే తన లక్ష్యమని వెల్లడి

2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

రాజకీయ వర్గాల్లో గత కొద్ది రోజులుగా తన పార్టీ మార్పుపై వస్తున్న ప్రచారానికి బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి చెక్ పెట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకల్లో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్న ఆయన, తాను బీఆర్ఎస్‌ను వీడి వేరే

హైదరాబాద్

- హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లను నివాస ప్రాంతాల్లోనే నిర్మించాలి : సీఎం రేవంత్
- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- ఓఆర్ఆర్ లోపల నిరుయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలు గుర్తించాలి
- పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల స్థలాలను తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశం

నివాస ప్రాంతాల్లోనే

# నిర్మించాలి




హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

క్యూర్(కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ) పరిధిలోని నివాస ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలు గుర్తించాలని చెప్పారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల స్థలాలను తీసుకుని ఆ శాఖలకు వేరే చోట భూ కేటాయింపులు చేయాలన్నారు. హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.

**దూరంగా నిర్మిస్తే నిరుపయోగమే!**

ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో వివిధ శాఖలకు సంబంధించిన స్థలాలు గుర్తించినట్లు అధికారులు సీఎం దృష్టికి

2



నీట్ కుట్రల వెనుక

## విదేశీ శక్తులు

- నీట్ కుట్రల వెనుక విదేశీ శక్తులు: బండి సంజయ్
- విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్రం అహర్నిశలు కృషి చేస్తోందన్న బండి సంజయ్
- నీట్ ఘటనపై మోదీ తీవ్రంగా కలత చెందారని వ్యాఖ్య
- ధర్మేంద్ర ప్రధాన్ క్షమాపణ చెప్పారన్న బండి సంజయ్

2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఢిల్లీలో చోటుచేసుకున్న ఉద్రిక్తతలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర

నీట్ ఆందోళనల్లో కేసీఆర్

## ఎందుకు లేరు?

- ఢిల్లీలో జరిగిన నీట్ ఆందోళనల్లో కేసీఆర్ ఎందుకు లేరు?: మహేశ్ కుమార్ గౌడ్
- బీజేపీతో బీఆర్ఎస్ పార్టీకి లోపాయకారీ ఒప్పందం ఉందన్న మహేశ్ గౌడ్
- వారి ఎంపీ స్థానాలను బీజేపీకి దానం చేశారని ఆరోపణ
- రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగులను వాడుకున్నారని విమర్శ

2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఢిల్లీలో జరిగిన విద్యార్థుల ఆందోళన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎందుకు పాల్గొనలేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వాలే

## కూలిపోతాయి

- నీట్ వ్యవహారంపై బీఆర్ఎస్ భారీ ధర్నా
- జన్మదిన వేడుకలు రద్దు చేసుకొని పాల్గొన్న కేటీఆర్
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్
- విద్యార్థులపై పోలీసు చర్యల ఖండించిన నేత
- 'ఇది భయపడే జనరేషన్ కాదు' అని వ్యాఖ్య
- విద్యార్థులకు అండగా ఉంటామని హామీ

2



విద్యార్థులపై పెల్లెట్

## గన్స్ వాడారు..

గాయపడిన విద్యార్థిని చూపిస్తూ రాహుల్ గాంధీ ఆరోపణలు

- విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారని రాహుల్ ఆరోపణ
- గాయపడిన విద్యార్థులను పరామర్శించిన రాహుల్
- సాహిల్ కంటికి తీవ్ర గాయమైందని వెల్లడి
- చూపుపై వైద్యులు సందేహం వ్యక్తం చేశారన్న నేత
- శాంతియుత నిరసనపై దమనకాండ అని విమర్శ
- పెల్లెట్ వాడలేదని ఢిల్లీ పోలీసుల ఖండన



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

నీట్ ప్రశ్నపత్రాల లీక్‌పై ఆందోళన చేసిన విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అత్యంత దారుణంగా వ్యవహరించిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరసనలో పాల్గొన్న విద్యార్థులపై భద్రతా

## ఇలాంటి వాళ్లు రాజకీయాల్లో ఉండకూడదు: సీఎం చంద్రబాబు

మిగతా రెండు (2) లో ....

2

# లీక్‌లకు చెక్ పెట్టే బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

జైలు శిక్షలు, జరిమానాలు మరింత పెంపు!

- కేంద్ర క్యాబినెట్ సమావేశంలో పేపర్ లీక్‌లపై చర్చ
- 2024 ప్రవేశ పరీక్షల అక్రమ పద్ధతుల నివారణ చట్టంలో కీలక సవరణలకు సిద్ధం
- దోషులకు కఠిన జైలు శిక్షలు, భారీ జరిమానాలు విధించే అవకాశాలు

2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ప్రవేశ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనలు దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు కారణమవుతున్న వేళ వాటిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పేపర్ లీక్‌లను అరికట్టే దిశగా కీలక అంశాలపై చర్చించారు. ఇప్పటికే అమల్లో

# పిటిషనే దాఖలు కాలేదు

విద్యార్థుల ఆందోళనలపై అసలు పిటిషనే దాఖలు కాలేదు: సీజేఐ సూర్యకాంత్

- కేవలం ప్రాతినిధ్య లేఖ మాత్రమే వచ్చిందని స్పష్టీకరణ
- మీడియా కథనాలు పూర్తిగా తప్పుడు ప్రచారమని వ్యాఖ్య
- 'లేఖను రిట్ పిటిషన్‌గా పరిగణించలేం' అని వివరణ
- రిజిస్ట్రీ వద్ద వివరాలు ధ్రువీకరించుకున్నట్లు వెల్లడి

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఢిల్లీలో నీట్ ప్రశ్నపత్రం లీక్ నిరసనల సందర్భంగా విద్యార్థులపై పోలీసుల చర్యలకు సంబంధించిన కేసును సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించలేదంటూ వచ్చిన వార్తలను భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ఖండించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టులో అసలు రిట్ పిటిషనే దాఖలు కాలేదని స్పష్టం చేశారు. కేవలం ఒక న్యాయవాది పంపిన ప్రాతినిధ్య లేఖ మాత్రమే అందిందని వెల్లడించారు.

2



# నీట్ ఆందోళనల్లో కేసీఆర్ ఎందుకు లేరు?

మొదటి పేజీరువాయి

ప్రశ్నించారు. బీజేపీతో ఉన్న లోపాయకారీ ఒప్పందం కారణంగానే బీఆర్ఎస్ నేతలు ఢిల్లీకి వెళ్లి నిరసన తెలపలేకపోయారని ఆయన విమర్శించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు తెచ్చుకుని, వారి ఎంపీ స్థానాలను బీజేపీకి దానం చేశారని ఆరోపించారు. దేశంలో పలు ప్రాంతీయ పార్టీల వలే బీఆర్ఎస్ కూడా బీజేపీ గుప్పిట్లోనే ఉందనేది పచ్చి నిజమని, అందుకే గడిచిన పదేళ్లలో బీజేపీ ప్రతిపాదించిన బిల్లులన్నింటికీ బీఆర్ఎస్ మద్దతుగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లకపోయినా, నీట్ ఉద్యమానికి పూర్తిస్థాయిలో మద్దతుగా నిలిచారని అన్నారు.నెల రోజులుగా నీట్ సమస్యపై స్పందించని బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు ధర్నా చౌక్ వద్ద కూర్చుని నాటకాలు ఆడుతున్నారని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎన్ని వేషాలు వేసినా ప్రజలు ఇక నమ్మే పరిస్థితి లేదని, విశ్వవిద్యాలయాల ప్రాంగణాల్లోకి వెళ్లే ధైర్యం వారికి ఉందా అని నిలదీశారు. గత పాలనలో ఎంతోమంది విద్యార్థుల బలవన్మరణాలకు, నిరుద్యోగుల ఆత్మహత్యలకు బాధ్యులెవరని ప్రశ్నించారు. కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసమే నిరుద్యోగులను వాడుకున్నారని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో సాగిన పోలీసు రాజ్యం, విచ్చలవిడిగా జరిగిన ఇసుక మాఫియా దోపిడీని తెలంగాణ ప్రజలు ఇంకా మరిచిపోలేదని ఆయన ధ్వజమెత్తారు. నీళ్ల ప్రాజెక్టుల గురించి హరీశ్ రావు మాట్లాడుతున్నారని, కానీ వారి పాలనలో నీళ్ల పేరుతో జరిగిన భారీ దోపిడీ, అక్రమాలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని స్పష్టం చేశారు.

## విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారు..

మొదటి పేజీరువాయి

బలగాలు పెల్లెట్ గన్స్ ఉపయోగించాయని, దీంతో కొందరు తీవ్రంగా గాయపడ్డారని పేర్కొన్నారు. 19 ఏళ్ల విద్యార్థి ఒకరి కంటికి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. గాయపడిన విద్యార్థులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.రాహుల్ గాంధీ తెలిపిన వివరాల ప్రకారం.. సాహిల్ అనే 19 ఏళ్ల విద్యార్థి జాతీయ జెండా పట్టుకుని శాంతియుతంగా నిరసనలో పాల్గొన్నాడు. అతనికి పెల్లెట్ తగిలి ఒక కన్ను తీవ్రంగా దెబ్బతింది. ప్రస్తుతం అతనికి చూపు తిరిగి వస్తుందా లేదా అన్న విషయంపై వైద్యులు కూడా స్పష్టంగా చెప్పలేని పరిస్థితి ఉందని రాహుల్ తెలిపారు. విద్యార్థులు న్యాయం కోరితే వారిపై ఇలాంటి దమనకాండకు పాల్పడటం తీవ్ర ఆందోళనకరమని విమర్శించారు.జులై 20న జరిగిన సీజేపీ 'సంసద్ చలో' నిరసన సందర్భంగా పలువురు విద్యార్థులకు పెల్లెట్ గాయాలు అయ్యాయని కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి. గాయపడిన వారి వాంగ్మూలాలు, వైద్య రికార్డులను ఉటంకిస్తూ ఈ ఆరోపణలు వెలువడ్డాయి. అయితే విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఉపయోగించలేదని ఢిల్లీ పోలీసులు, అధికారిక ఫ్యాక్ట్‌చెక్ విభాగం ఇప్పటికే ఖండించాయి.

**పెల్లెట్ గన్స్ అంటే ఏంటి?**

చిన్న లోహపు గుండ్లు (పెల్లెట్లు) లేదా రబ్బర్ పెల్లెట్లను అధిక వేగంతో పేల్చే ఆయుధాలే పెల్లెట్ గన్స్. గుంపులను చెదరగొట్టడం, అల్లర్లను అదుపు చేయడం వంటి పరిస్థితుల్లో వీటిని 'తక్కువ ప్రాణాంతక' ఆయుధాలుగా భద్రతా బలగాలు ఉపయోగిస్తాయి. అయితే ఇవి పూర్తిగా సురక్షితమైనవి కావు. పెల్లెట్లు కళ్లకు, ముఖానికి లేదా శరీరంలోని కీలక భాగాలకు తగిలితే శాశ్వత అంధత్వం, తీవ్రమైన గాయాలు, కొన్ని సందర్భాల్లో ప్రాణాపాయం కూడా సంభవించవచ్చు. అందుకే పెల్లెట్ గన్స్ వినియోగంపై తరచూ వివాదాలు, మానవ హక్కుల సంస్థల నుంచి విమర్శలు వ్యక్తమవుతుంటాయి.

## పార్టీ మార్పు వార్తలపై మల్లారెడ్డి క్లారిటీ

మొదటి పేజీరువాయి



పార్టీలోకి వెళ్తున్నానంటూ వస్తున్న వార్తలన్నీ కేవలం నిరాధారమైన ప్రచారమేనని స్పష్టం చేశారు.తాను పార్టీ మారుతున్నాననే రూమర్లను నిజమని నమ్మి ఒక అభిమాని తన సొంత రక్తంతో లేఖ రాయడం తనను ఎంతగానో కలచివేసిందని మల్లారెడ్డి తెలిపారు. త్వరలోనే ఆ అభిమానిని నేరుగా కలిసి మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కేటీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ... కేటీఆర్ 125 ఏళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి కేటీఆరే ముఖ్యమంత్రి కాబోతున్నారని, ఆయన్ను సీఎం పీఠంపై చూడటమే తన ప్రధాన లక్ష్యమని మల్లారెడ్డి వ్యాఖ్యానించారు.

# పిటిషనే దాఖలు కాలేదు

మొదటి పేజీరువాయి

అలాంటి లేఖను రిట్ పిటిషన్‌గా పరిగణించడం సాధ్యం కాదని పేర్కొన్నారు.శుక్రవారం కోర్టులో విచారణ సందర్భంగా సీజేఐ మాట్లాడుతూ.. "గత రెండు రోజులుగా నేను కేసును లిస్టింగ్‌కు నిరాకరించానంటూ పూర్తిగా తప్పుడు ప్రచారం జరిగింది. ఉదయం 10 గంటల వరకు కూడా ఈ అంశంపై ఒక్క పేజీ పిటిషన్ కూడా కోర్టులో దాఖలు కాలేదు. కేవలం ఒక లేఖ మాత్రమే వచ్చింది. దాన్ని రిట్ పిటిషన్‌గా ఎలా పరిగణిస్తాం?" అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని తాను సుప్రీంకోర్టు రిజిస్ట్రీ వద్ద స్వయంగా ధ్రువీకరించుకున్నానని తెలిపారు.ఇటీవల అడ్వకేట్ నరేంద్ర మిశ్రా, విద్యార్థులపై పోలీసుల బలప్రయోగంపై సుమోటోగా విచారణ చేపట్టాలని కోరుతూ సీజేఐకి లేఖ పంపారు. దాన్ని అత్యవసరంగా ప్రస్తావించిన సమయంలో సీజేఐ ధర్మాసనం "మా సమయాన్ని, మీ సమయాన్ని వృథా చేయొద్దు" అని వ్యాఖ్యానించింది. అలాగే వీడియోలు చూపిస్తానని న్యాయవాది చెప్పగా "మాకు వీడియోలు చూడడానికి సమయం లేదు" అని ధర్మాసనం స్పందించింది. ఈ వ్యాఖ్యలు విస్తృత చర్చకు దారితీశాయి.

# విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వాలే కూలిపోతాయి

మొదటి పేజీరువాయి

నీట్ ప్రశ్నపత్రాల లీక్ వ్యవహారం, ఢిల్లీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల చర్యలకు నిరసనగా బీఆర్ఎస్ శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో నిరసన చేపట్టింది. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) పిలుపుతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు, యువకులు హాజరయ్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన జన్మదిన వేడుకలను రద్దు చేసుకుని నల్లచొక్కా ధరించి ఈ ధర్నాలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్న నీట్ పేపర్ లీక్‌కి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యార్థులు ప్రభుత్వాన్ని కూల్చాలనుకోవడం లేదని, తమకు జరిగిన అన్యాయంపై న్యాయం మాత్రమే కోరుతున్నారని అన్నారు.యువత శక్తిని ఎవరూ తక్కువ అంచనా వేయవద్దని కేటీఆర్ హెచ్చరించారు. "ఇది భయపడే జనరేషన్ కాదు.. పాలకులను భయపెట్టే జనరేషన్" అని వ్యాఖ్యానించారు. యువతతో ఘర్షణ పడిన నేపాల్, బంగ్లాదేశ్ ప్రభుత్వాలు కూలిపోయిన పరిస్థితిని కేంద్రం గుర్తుంచుకోవాలని సూచించారు. గతంలో ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన చరిత్ర తమదేనని, ఇప్పుడు కూడా విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపైనా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ తాము ధర్నా చేస్తుంటే, దానిని అడ్డుకునేందుకు యూత్ కాంగ్రెస్‌ను పంపడం ఎందుకని ప్రశ్నించారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# నీట్ కుట్రల వెనుక విదేశీ శక్తులు

మొదటి పేజీరువాయి

కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన... విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని స్పష్టం చేశారు. నీట్ ఆందోళనల ముసుగులో దేశంలో అరాచకాలు సృష్టించేందుకు కొన్ని కుట్ర శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఎండగట్టారు.నీట్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల కలలు, తల్లిదండ్రుల ఆశలతో ముడిపడి ఉన్న అంశమని, ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్రంగా కలత చెందారని బండి సంజయ్ తెలిపారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశామని, ఇప్పటికే సీబీఐ విచారణ వేగవంతం చేసి 11 మంది ఫ్యాకల్టీ సహా మొత్తం 17 మందిని అరెస్ట్ చేసిందని చెప్పారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా దీనిపై క్షమాపణలు చెప్పారని గుర్తుచేశారు. విద్యార్థుల విద్యా సంవత్సరం ఏమాత్రం వృథా కాకూడదనే ఉద్దేశంతో కేవలం 40 రోజుల్లోనే మళ్లీ పరీక్షలు పూర్తి చేసి, ఫలితాలను కూడా వెల్లడించామని వివరించారు.ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో కమ్యూనిస్టు శక్తులు తీవ్ర అరాచకం సృష్టించాయని ఆయన ఆరోపించారు. ఏకంగా దేశ పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్రలు చేస్తూ, దేశ వ్యతిరేక నినాదాలతో విరుచుకుపడ్డారని మండిపడ్డారు. నిరసనల పేరుతో పోలీసులపై, మహిళా జర్నలిస్టులపై అత్యంత అసభ్యకరంగా ప్రవర్తిస్తూ దాడులు చేశారని విమర్శించారు. ఈ హింసలో 118 మంది పోలీసుల తలలు పగిలి తీవ్ర గాయాలైనా, అత్యంత సంయమనం పాటిస్తూ ఫైరింగ్ చేయలేదని, శాంతిభద్రతల రక్షణ కోసమే తప్పనిసరి పరిస్థితుల్లో లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చిందని స్పష్టం చేశారు.ఢిల్లీలో చెలరేగిన ఈ ఉద్రిక్తతల వెనుక విదేశీ కుట్ర కోణం ఉందని బండి సంజయ్ సంచలన ఆరోపణ చేశారు. పాకిస్థాన్ కేంద్రంగా సోషల్ మీడియాలో నిమిషాల వ్యవధిలో విష ప్రచారం చేస్తూ, దేశంలో అశాంతిని రేపేందుకు కుట్రలు పన్నుతున్నారని వెల్లడించారు. దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, భారత్‌లో అసత్య ప్రచారాలు వ్యాప్తి చేస్తున్న పాకిస్థాన్‌కు చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లను తక్షణమే బ్లాక్ చేసిందని బండి సంజయ్ తెలిపారు.

# ఇళ్లను నివాస ప్రాంతాల్లోనే నిర్మించాలి

మొదటి పేజీరువాయి

తీసుకెళ్లారు. జనావాసాలకు దూరంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా, జనావాసాల పరిధిలోనే ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారని తెలిపారు.

తొలి విడతలో 7680 ఫ్లాట్ల నిర్మాణం

క్యూర్ ఏరియాలోని పలు నియోజకవర్గాల్లో 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఇప్పటికే లాంఛనంగా ప్రారంభించారు. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ఫ్లాట్లు నిర్మించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజ్‌గిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్ నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ప్రభుత్వం తొలి విడతలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనుంది.

ఖాళీ స్థలాలను వేగంగా గుర్తించండి

మిగతా నియోజకవర్గాల్లోనూ ఖాళీ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, డీజీపీ సీవీ ఆనంద్, సీఎం ముఖ్య కార్యదర్శి ఎన్ శ్రీధర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, వి.శేషాద్రి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్, కలెక్టర్ ప్రియాంక ఆల, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.అల్పాదాయ వర్గాలకోసం నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్లకోసం ఈనెల 21 నుంచి ఆగస్టు 10 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. మీ సేవ కేంద్రాలు, మీ సేవ వెబ్‌సైట్, వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ బోర్డు తెలిపింది. రూ.100 దరఖాస్తు ఫీజుతో పాటు రూ.10 వేల డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. ఒక వేళ ఫ్లాట్ రాకపోతే రూ.10 వేలు తిరిగి ఇస్తామని, వస్తే లబ్ధిదారుల వాటాలో తగ్గిస్తామని సర్కారు వెల్లడించింది.

- లబ్ధిదారులకు అవసరమైన అర్హతలు :
- కనీసం పదేళ్ల నుంచి క్యూర్ పరిధిలోనే నివసించి ఉండాలి.
- వార్షిక కుటుంబ ఆదాయం మొత్తం రూ.6 లక్షల వరకే ఉండాలి.
- సొంత ఇళ్లు, ఫ్లాట్ లేదా ప్లాటు ఉండకూడదు.
- ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గంలోనే ఇంటి కోసం దరఖాస్తు చేసుకోవాలి.
- గతంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి గృహ ప్రయోజనం పొంది ఉండకూడదు.
- లబ్ధిదారులకు మొత్తం రూ.11 లక్షల్లో స్థలంతో పాటు రూ.5 లక్షల రాయితీని ప్రభుత్వం ఇస్తుంది. రూ.6 లక్షలను మాత్రం లబ్ధిదారులు చెల్లించాలి.

# లీక్‌లకు చెక్ పెట్టే బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

మొదటి పేజీరువాయి

ఉన్న 2024 ప్రవేశ పరీక్షల (అక్రమ పద్ధతుల నివారణ) చట్టంలో సవరణలు చేసి మరింత కఠిన నిబంధనలు తీసుకురావాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పేపర్ లీకేజీలపై కఠిన శిక్షలకు అవకాశమిచ్చే బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.ప్రశ్నపత్రాల లీక్‌లకు పాల్పడే వ్యక్తులు, ముఠాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం చట్టపరమైన మార్పులపై దృష్టి సారించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనలను మరింత బలోపేతం చేసి, నిందితులకు దీర్ఘకాల జైలు శిక్షలు, భారీ జరిమానాలు విధించేలా ముసాయిదా బిల్లును సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఆ అంశంపై గురువారం ప్రధాని మోదీ ప్రత్యేక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీల వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటోందని, ఇలాంటి ఘటనలను ఏ మాత్రం సహించబోమని ఆయన స్పష్టం చేశారు. లీక్‌లకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, కేసుల విచారణను వేగంగా పూర్తి చేసే విధానాన్ని కూడా అమలు చేయనున్నట్లు తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న 2024 ప్రవేశ పరీక్షల (అక్రమ పద్ధతుల నివారణ) చట్టం ప్రకారం, వ్యక్తిగతంగా ప్రశ్నపత్రాల లీక్‌కు పాల్పడిన వారిపై 3 నుంచి 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. అదే వ్యవస్థీకృతంగా జరిగే నేరాల విషయంలో 5 నుంచి 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.1 కోటి వరకు జరిమానా విధించే నిబంధనలు ఉన్నాయి. అయితే, ఇటీవల చోటుచేసుకున్న పలు ప్రవేశ పరీక్షల లీక్ ఘటనల నేపథ్యంలో ఈ శిక్షలు సరిపోవడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో జైలు శిక్షల కాలాన్ని పెంచడం, జరిమానాల మొత్తాన్ని భారీగా పెంచడం వంటి అంశాలను కేంద్రం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పరీక్షల నిర్వహణలో భాగమైన అధికారులు లేదా వ్యవస్థీకృత నేర ముఠాలు ప్రమేయం ఉన్న కేసుల్లో మరింత కఠిన నిబంధనలు అమలు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఇక, పేపర్ లీక్ కేసుల విచారణను వేగవంతం చేయడంపై కూడా కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందుకోసం ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే దిల్లీలో తొలి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు కాగా, త్వరలో మరో నాలుగు కోర్టులను కూడా ఏర్పాటు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని సమాచారం. ఈ కోర్టుల్లో పేపర్ లీక్‌లకు సంబంధించిన కేసులను ఏడాది లోపే విచారించి తీర్పులు ఇవ్వాలనే లక్ష్యంతో చట్టంలో సవరణలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇలాంటి కేసుల విచారణకు ఎక్కువ సమయం పడుతుండటంతో నిందితులకు శిక్షలు ఆలస్యమవుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వేగవంతమైన న్యాయ ప్రక్రియకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# ఇలాంటి వాళ్లు రాజకీయాల్లో ఉండకూడదు: సీఎం చంద్రబాబు

మొదటి పేజీరువాయి

తల్లిని, సొంత చెల్లిని గౌరవించని వారు సమాజానికి ఏం మేలు చేస్తారని, అలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండటానికి అనర్హులని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కనీస విలువలు లేని వారు రాజకీయాల్లో కొనసాగడం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని ఆయన అన్నారు. పోలవరం జిల్లా రంపచోడవరంలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న చంద్రబాబు, గత ప్రభుత్వ హయాంలో అరాచకాలు జరిగాయంటూ ధ్వజమెత్తారు. ఈ నియోజకవర్గంలోనే ఒక దళిత డ్రైవర్‌ను దారుణంగా హత్య చేసి, మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన నేతలు రాజకీయం చేశారని, అలాంటి దుర్మార్గాలను ప్రజలు మరిచిపోకూడదని పిలుపునిచ్చారు. మంచిని ప్రోత్సహించి, చెడును నిలదీసినప్పుడే సమాజంలో మార్పు వస్తుందని ఆయన స్పష్టం చేశారు. తాము రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి కూటమిగా పనిచేస్తుంటే, కొందరు మాత్రం కేవలం బురదజల్లే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మెగా డీఎస్సీ ద్వారా వేలాది మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పిస్తే, దానిపైనా విమర్శలు చేస్తూ నియామకమైన టీచర్ల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు.

# జన జాగరణ యాత్రకు కలెక్టరేట్ ఉద్యోగుల సంపూర్ణ మద్దతు

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, తెలంగాణ బ్యూరో : ఈ నెల 30వ తేదీన సిద్దిపేట-గజ్వేల్‌లో నిర్వహించనున్న "జన జాగరణ యాత్ర" పోస్టర్‌ను శుక్రవారం సిద్దిపేట కలెక్టరేట్‌లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా జేఏసీ చైర్మన్ గ్యాదరి పరమేశ్వర్, టీఎన్‌జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రమ్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలనా అధికారి రాజ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చేగూరి దేవరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిరాజు శశి యాదవ్, రాష్ట్ర సహాయ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కలెక్టరేట్ విభాగ అధ్యక్షులు చి. సుమన్, నాయకులు సత్యం, సాయి,



జమున, ఈశ్వర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ చైర్మన్ గ్యాదరి పరమేశ్వర్ మాట్లాడుతూ, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) సాధించే వరకు ఉద్యోగులందరూ ఐక్యంగా ఉద్యమాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. జూలై 30న సిద్దిపేట-గజ్వేల్‌లో నిర్వహించనున్న జన జాగరణ యాత్రను విజయవంతం చేయడంలో ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని కోరారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చేగూరి దేవరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిరాజు శశి యాదవ్ మాట్లాడుతూ, ఈ నెల 30వ తేదీన సిద్దిపేట డిగ్రీ కళాశాల ఆవరణలో జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని, ఓపీఎస్ సాధనే లక్ష్యంగా ప్రతి సీపీఎస్ ఉద్యోగి జన జాగరణ యాత్రలో పాల్గొని ఉద్యమానికి బలాన్ని చేకూర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన జాగరణ యాత్రకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

## తొలి ఏకాదశి మహిమ...

**శ్రీమహావిష్ణువు అనుగ్రహాన్ని ప్రసాదించే పవిత్ర పర్వదినం...**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, తెలంగాణ బ్యూరో** : "ఏకాదశి వ్రతం సమస్త వ్రతాలలో శ్రేష్ఠమైనది" అని పురాణాలు, ధర్మశాస్త్రాలు ఘనంగా కొనియాడాయి. సంవత్సరంలో వచ్చే ఇరవై నాలుగు ఏకాదశులలో ఆషాఢ శుద్ధ ఏకాదశి అయిన తొలి ఏకాదశికి విశేషమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. ఈ పవిత్ర తిథిని శయన ఏకాదశి, హరిశయని ఏకాదశి, పద్మనాభ ఏకాదశి, దేవశయన ఏకాదశి అనే పేర్లతో పిలుస్తారు. 2026 సంవత్సరంలో తొలి ఏకాదశి జూలై 25, శనివారం వచ్చింది. ఈ రోజు నుండి శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో ఆదిశేషునిపై యోగనిద్రలోకి ప్రవేశిస్తారని పురాణాలు వివరిస్తాయి. నాలుగు నెలల పాటు కొనసాగే ఈ కాలాన్ని చాతుర్మాసం అంటారు. అనంతరం కార్తీక శుక్ల ఏకాదశి రోజున వచ్చే ఉత్థాన ఏకాదశి నాడు శ్రీహరి యోగనిద్ర నుంచి మేల్కొంటారని భక్తుల విశ్వాసం.

**శ్రీహరి యోగనిద్రలోకి ఎందుకు ప్రవేశిస్తారు?:**

సృష్టి, స్థితి, లయ కర్త అయిన శ్రీమహావిష్ణువు జగత్తు శ్రేయస్సు కోసం యోగనిద్రను ఆచరిస్తారని పురాణాలు తెలియజేస్తాయి. ఇది సాధారణ నిద్ర కాదు; విశ్వ సంక్షేమం కోసం దివ్యమైన యోగస్థితి. అందుకే ఈ కాలంలో భక్తులు మరింత భక్తితో జపం, తపస్సు, దానం, ధ్యానం చేయాలని శాస్త్రాలు సూచిస్తున్నాయి.

**తొలి ఏకాదశి పురాణ మహిమ:**

పద్మపురాణంలో పేర్కొన్న ప్రకారం, మురాసురుడు అనే రాక్షసుడు దేవతలను, ఋషులను బాధించగా శ్రీమహావిష్ణువు అతనితో యుద్ధం చేశారు. ఆ సమయంలో శ్రీహరి దివ్యశక్తిగా అవతరించిన ఏకాదశి దేవి మురాసురుడిని సంహరించింది. ఆమె భక్తిని మెచ్చిన శ్రీమహావిష్ణువు, "ఏకాదశి రోజున ఉపవాసం చేసి నన్ను భక్తితో ఆరాధించిన వారికి సర్వపాప విమోచనం, ఐశ్వర్యం, మోక్షం ప్రసాదిస్తాను" అని వరమిచ్చారని పురాణాలు పేర్కొంటాయి.

**తొలి ఏకాదశి రోజు ఎలా ఆరాధించాలి?:**

బ్రహ్మముహూర్తంలో లేచి పవిత్ర స్నానం చేసి, మనసును నిర్మలంగా ఉంచుకొని శ్రీమహావిష్ణువును ధ్యానించాలి. పూజా మందిరంలో లక్ష్మీనారాయణులు లేదా శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, శ్రీనరసింహస్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని ప్రతిష్ఠించి గంధం, కుంకుమ, పుష్పాలతో అలంకరించాలి. ఆవు నెయ్యితో లేదా నువ్వుల నూనెతో దీపం వెలిగించి, తులసీదళాలతో అర్చన చేయాలి. పరమాన్నం, చక్కెర పొంగలి, పాలు, పండ్లు వంటి సాత్విక నైవేద్యాలను సమర్పించాలి.

**భక్తితో ఈ మంత్రాలను జపించాలి:**

**ఓం నమో నారాయణాయ॥**

**ఓం లక్ష్మీ నారాయణాయ నమః॥**

శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాధారం గగనసదృశం మేఘవర్ణం శుభాంగమ్।
లక్ష్మీకాంతం కమలనయనం యోగిహృద్ధ్యానగమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైకనాథమ్॥

అలాగే విష్ణు సహస్రనామం, గజేంద్ర మోక్షం, శ్రీమద్భాగవతంలోని విష్ణు స్తుతులు పారాయణం చేయడం అత్యంత పుణ్యప్రదంగా భావిస్తారు.

**ఉపవాసం - శరీరానికి శుద్ధి, మనసుకు భక్తి:**

ఏకాదశి ఉపవాసం కేవలం ఆహారం మానేయడం కాదు; ఇంద్రియ నిగ్రహం, మనస్సు నియంత్రణ, భగవన్నామ స్మరణతో గడపడం. సాధ్యమైనవారు నిర్జల ఉపవాసం చేయవచ్చు. లేకపోతే పాలు, పండ్లు తీసుకుంటూ భక్తితో వ్రతాన్ని ఆచరించవచ్చు. ద్వాదశి రోజున ఉదయం శ్రీహరిని పూజించి ఉపవాసాన్ని విరమించాలి.

**దానం - ధర్మానికి మార్గం:**

ఈ రోజున అన్నదానం, వస్త్రదానం, ధాన్యదానం, పండ్లదానం, గోసేవ, పేదలకు సహాయం వంటి సత్కార్యాలు చేయడం మహాపుణ్యాన్ని ఇస్తుందని ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. భక్తితో చేసిన చిన్న దానం కూడా అనంత ఫలితాన్ని ఇస్తుందని విశ్వాసం.

**తొలి ఏకాదశి వ్రత ఫలితం:**

శాస్త్రాల ప్రకారం ఈ పవిత్ర తిథిన భక్తిశ్రద్ధలతో శ్రీమహావిష్ణువును ఆరాధించిన వారికి పాప విమోచనం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సంతాన సౌభాగ్యం, కుటుంబ సుఖశాంతులు, ఆధ్యాత్మిక పురోగతి లభిస్తాయి. అంతేకాక, భక్తుడి జీవితంలో సత్యం, ధర్మం, శాంతి, భగవద్భక్తి పెంపొందుతాయని పురాణాలు వివరిస్తున్నాయి.

**ముగింపు:**

తొలి ఏకాదశి మనకు భక్తి, నియమం, సేవ, దానం, ధ్యానం అనే సనాతన ధర్మ విలువలను గుర్తుచేసే మహత్తరమైన పర్వదినం. ఈ పవిత్ర దినాన శ్రీమహావిష్ణువును శరణు వేడుతూ భక్తితో గడిపితే మనసుకు ప్రశాంతత, కుటుంబానికి శుభం, జీవితానికి దైవానుగ్రహం లభిస్తాయని సనాతన సంప్రదాయం బోధిస్తుంది. "ఓం నమో నారాయణాయ" అనే అష్టాక్షరీ మంత్రం ప్రతి హృదయంలో మార్మోగుతూ, శ్రీమహావిష్ణువు కటాక్షం సర్వలోకాలకు చేకూరాలని మనసారా ప్రార్థిద్దాం.

**వేల్పుల మహేందర్**
**అధ్యాపకులు.**



**ఎం.ఎస్.సి,ఎంఏ,ఎంఇడి**
**9912775834.**

## ఆగిపోయిన రహదారి పనులను పరిశీలించిన

# మంత్రి కోమటిరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల

**రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభించకపోతే టెండర్ రద్దు చేసి ఇతరులతో పనులు చేయిస్తాం**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరిక.**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం నుంచి మోత్కూరు వెళ్లే ప్రధాన రహదారిలో సుమారు రెండు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోవడంతో, ఆ మార్గంలో ప్రయాణిస్తున్న తెలంగాణ రాష్ట్ర రోడ్లు, రవాణా మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే అక్కడే ఆగి పరిస్థితిని పరిశీలించారు. మంత్రితో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కూడా రోడ్డు పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని, పనులు ఎందుకు నిలిచిపోయాయనే విషయంపై సంబంధిత కాంట్రాక్టర్‌కు మంత్రి ఫోన్ ద్వారా వివరణ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌తో మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రోడ్డు పనులు నిలిచిపోవడానికి గల కారణాలను తెలుసుకుని, ఎట్టి పరిస్థితుల్లోనూ మరో రెండు నుంచి మూడు రోజుల్లో పనులను తిరిగి ప్రారంభించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా యాదగిరిగుట్ట నుండి తుర్కపల్లి రోడ్డులో కొంతమేరకు రోడ్డు నిర్మాణం మిగిలిపోయిందని దానిని కూడా వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. "నిర్దేశించిన గడువులో పనులు ప్రారంభించకపోతే సంబంధిత టెండర్‌ను రద్దు చేసి, మరో ఏజెన్సీకి అప్పగించి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయిస్తాం. ప్రజలకు అసౌకర్యం కలిగేలా నిర్లక్ష్యం సహించం" అని మంత్రి కాంట్రాక్టర్‌ను హెచ్చరించారు. దీనికి స్పందించిన



కాంట్రాక్టర్, రెండు నుంచి మూడు రోజుల్లోనే రోడ్డు నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించి వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యాన్ని సహించబోమని పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

హైదరాబాద్ పల్స్

## మృతురాలి కుటుంబానికి బియ్యం నగదు అందజేత

**తాళ్లగూడ సర్పంచ్ సట్లపల్లి గోవింద్ గౌడ్**



**హైదరాబాద్ పల్స్, జులై 24, షాద్నగర్ :**
నందిగామ మండలం తాళ్లగూడ గ్రామపంచాయతీలో చిర్ర అరుంధతి (46) అనారోగ్యంతో ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సట్లపల్లి గోవింద్ గౌడ్ 50 కేజీల బియ్యాన్ని మరియు 2000 రూపాయలు నగదును వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు. మరియు తమ గ్రామపంచాయతీ లో ఎవరికైనా ఎలాంటి సమస్య ఉన్న ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కాటారం అనూష ,సట్లపల్లి మల్లేష్ గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు కందాడ రాజేందర్ దేవయ్య, బాలకృష్ణ ఇతరులు పాల్గొన్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాలకు గ్యాస్ సిలిండర్ మరియు స్టవ్ అందజేత

**పాఠశాలకు డొనేట్ చేసిన మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి**




**హైదరాబాద్ పల్స్, జులై 24, షాద్నగర్ :**
ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో ఎలాంటి ఆటంకాలు కలగకూడదని విద్యార్థుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని కొత్తూరు మండలం మల్లాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి తమ వంతు సహాయంగా ప్రాథమిక పాఠశాలకు గ్యాస్ పొయ్యి మరియు సిలిండర్ ని డొనేట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రస్తుత ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తూ నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ విక్రమ్ రెడ్డి, పాపిరెడ్డి, జయేందర్ రెడ్డి,దామోదర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, కమల్ రెడ్డి,అంగన్వాడీ టీచర్ సువర్ణ, వెంకటేష్ రెడ్డి సార్, మరియు సునీత టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## "ఎస్.ఐ.ఆర్" సర్వే విజయవంతంగా పూర్తి చేసిన బీఎల్ఓ, బీఎల్ఏలకు ఘన సన్మానం

**గడువుకు ముందే 100 శాతం సర్వే పూర్తి చేసినందుకు సర్పంచ్ అభినందనలు**

**హైదరాబాద్ పల్స్, జూలై 24, నరసింహులపేట :** నర్సింహులపేట మండలంలోని నరసింహాపురం బంజరలో




గ్రామపంచాయతీలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సర్వేను గడువుకు ముందే విజయవంతంగా పూర్తి చేసిన బీఎల్ఓ చంద్రకళ, బీఎల్ఏ వెంకన్న, ఆర్ఐ శ్రావణ్ కుమార్, జిపిఓ ఐలేష్, కార్యదర్శి ఉమేష్ లను శుక్రవారం శాలువాలతో గ్రామ సర్పంచ్ గుగులోతు బాబురావు సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాబురావు మాట్లాడుతూ నరసింహాపురం బంజరలో గ్రామపంచాయతీలో నిర్వహించిన ఎస్ఐఆర్ సర్వేను గడువుకు ముందే 100 శాతం పూర్తి చేయడం అభినందనీయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో గత నెల రోజులుగా ఇంటింటికీ వెళ్లి ప్రతి అర్హుడిని గుర్తించి నమోదు చేయడం ద్వారా సర్వేను విజయవంతంగా పూర్తి చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీలం లక్ష్మి, వార్డు సభ్యులు మారపంగు వీరన్న, రావణబోయిన సైదులు, గూగులోతు వీరన్న, ఐకెపి సీఏలు గూగులోతు రవి నాయక్, పారిజాతం, సీనియర్ మేట్ సోమయ్య, నాయకుడు అనిల్ నాయక్, పాపా, రమేష్, పాపయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదినం సందర్భంగా మహిళలకు చీరల పంపిణి

## మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్

**ఓల్డ్ బోయిన్పల్లి, జూలై 24,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
బీ.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు,ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్ డివిజన్ల మహిళామణులకు, చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై స్వయంగా చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముద్దం నర్సింహా యాదవ్ మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడు కేటీఆర్ జన్మదినాన్ని ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నానని సమాజానికి విశేష సేవలందిస్తున్న మున్సిపల్ మహిళా కార్మికుల కృషికి గుర్తింపుగా వారికి చీరలు అందించడం ఎంతో ఆనందంగా ఉందని భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ముద్దం నర్సింహా యాదవ్ ప్రతి సంవత్సరం కేటీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ, సమాజానికి సేవ చేస్తున్న మున్సిపల్ మహిళా కార్మికుల సంక్షేమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలను ప్రజలు గమనిస్తున్నారని, కూకట్పల్లి నియోజక వర్గానికి డబుల్ బెడ్ రూమ్, రోడ్లు,డ్రైనేజీ, సంక్షేమ కార్యక్రమాలలో తీరని అన్యాయం చేసారని మూడు సార్లు నన్ను ఎమ్మెల్యేగా, ముద్దం నరసింహ యాదవ్ ని కార్పొరేటర్ గా గెలిపించిన ఓల్డ్ బోయినపల్లి, హస్మాతపేట్ డివిజన్స్ ప్రజలకు ఎంత చేసిన ఇంకా రుణపడి ఉంటానని, భవిష్యత్లో ఈ డివిజన్స్ ప్రజలకు



ఎల్లప్పుడూ సేవ చేస్తూ ఉంటానని, నియోజకవర్గం అయితే ముద్దం నరసింహ యాదవనే ఎమ్మెల్యేగా గెలిపించాలని రాష్ట్రంలో మళ్ళీ బి.ఆర్.ఎస్ ప్రభుత్వమే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ మహిళా కార్మికులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కోసం ఎమ్మెల్యే స్థలాల పరిశీలన

## లక్ష క్యూర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో తొలిదశలో భాగంగా

**కంటోన్మెంట్, జూలై 24,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
కంటోన్మెంట్ నియోజకవర్గంలో నిర్మించనున్న క్యూర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీగణేష్. హైదరాబాద్ మహానగర పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన లక్ష క్యూర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో తొలిదశలో నగరంలోని 16 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 480 ఇళ్ల చొప్పున నిర్మించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణం కోసం మారేడ్ పల్లి మండల పరిధిలోని మహేంద్ర హిల్స్, తిరుమలగిరి మండల పరిధిలోని బోయిన్ పల్లి మార్కెట్ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలను ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఈరోజు రెవెన్యూ, హౌసింగ్ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయా స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ



ఆలోచనలకు అనుగుణంగా, సమగ్ర ప్రణాళికతో పేదల కోసం అద్భుతంగా ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లే, ఇక్కడ కూడా ప్రభుత్వమే స్థలాన్ని సమకూర్చి భవన నిర్మాణానికి రూ. 5 లక్షలు కేటాయిస్తుందని స్పష్టం చేశారు.సొంతిల్లు కావాలనుకునే అర్హులైన వారు రూ. 10 వేల డిపాజిట్ చెల్లించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇల్లు కేటాయించిన తర్వాత, లబ్ధిదారుడు తన వాటా కింద రూ.6 లక్షల రూపాయలను దశలవారీగా చెల్లించాలని, పూర్తి మొత్తం చెల్లించిన తర్వాత ఇల్లు పూర్తిగా లబ్ధిదారుని సొంతం అవుతుందని ఎమ్మెల్యే తెలియచేశారు.కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలు, సొంతింటి కల ఉన్న పేదలు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తిరుమలగిరి ఎమ్మార్వో భిక్షపతి, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ గ్రీష్మ, మారేడ్ పల్లి మరియు తిరుమలగిరి రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. వీరితో పాటు బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకి రవీందర్, బాలరాజు యాదవ్, నాగినేని సరిత, బల్వంత్ రెడ్డి, మురళీ ముదిరాజ్, మారుతి గౌడ్, శామ్యూల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కృష్ణారెడ్డి, శరత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదు

## డాక్టర్ చీమ శ్రీనివాస్ - తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్

**కంటోన్మెంట్, జూలై 24, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గత 9 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేసిన ఉద్యమం నేడు విజయవంతమైన దశకు చేరుకుందాని, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డా.చీమ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన ప్రతి ఒక్క ఉద్యమకారుడికి, నాయకులకు, నాయకురాళ్లకు, సంఘాలకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులను రాజకీయ పార్టీలు, ఉద్యమ నాయకులు మరచిపోయిన సమయంలో, తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం మరియు సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని 9 సంవత్సరాల క్రితం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఏర్పాటైందని తెలిపారు. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ వంటి చిన్న రాష్ట్రాల్లో ఉద్యమకారులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల మాదిరిగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు కూడా ప్రత్యేక సంక్షేమ చర్యలు అమలు చేయాలని అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను అనేక సార్లు కోరాము. గత తొమ్మిది సంవత్సరాలుగా 33 జిల్లాలు, 584 మండలాల్లో అనేకసార్లు పర్యటిస్తూ ఉద్యమకారులను ఐక్యం చేసి, వారి సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్లి, ఉద్యమకారుల సంక్షేమ అంశాన్ని రాష్ట్ర రాజకీయ అజెండాగా మార్చడంలో ఫోరం కీలక పాత్ర పోషించింది. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన హామీలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చించడంలో మా ఫోరం ముఖ్య భూమిక పోషించింది. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఉద్యమకారులు మద్దతు ఇవ్వాలని పిలుపునిస్తూ,ఆ విజయంలోనూ తమ వంతు పాత్రను పోషించింది. నేడు తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఏర్పాటవడం కూడా ఉద్యమకారుల ఐక్య పోరాటానికి లభించిన విజయమే. గత 16 రోజులుగా గుర్తింపు కమిటీ వివిధ వర్గాల ఉద్యమ నాయకులు, నాయకురాళ్లు, సంఘాల ప్రతినిధులతో సమావేశమై అభిప్రాయాలు సేకరించింది. ఉద్యమకారుల కోసం పనిచేస్తున్న కొన్ని సంఘాలకు మాట్లాడే అవకాశం తక్కువగా వచ్చినా, అది గుర్తింపు కమిటీ సభ్యుల ఉద్దేశపూర్వక తప్పు కాదు.




తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగమైన ప్రతి ఒక్కరి అభిప్రాయాలను తెలుసుకోవాల్సిన బాధ్యత కమిటీపై ఉంది. అందువల్ల అవకాశం రాలేదనే కారణంతో ఎవరూ నిరాశ చెందవద్దు. ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులను తప్పుపట్టకుండా, వారికి సహకరిద్దాం. ప్రతి నిజమైన తెలంగాణ ఉద్యమకారుడికి న్యాయం జరిగేలా మనమందరం కలిసి పని చేద్దాం, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం ఆత్మగౌరవం సామాజిక న్యాయం కోసం మా ఉద్యమం నిరంతరం కొనసాగుతుందాని స్పష్టం చేశారు.

# యువతపై లాఠీచార్జ్ పై బగ్గుమన్న విద్యార్థి సంఘాలు

## కేవీపీఎస్, ఎన్ఎస్‌యూఐ సంఘాల ఆధ్వర్యంలో నిరసన

**హైదరాబాద్ పల్స్ జూలై 24, నర్సింహులపేట :**
నీట్ పేపర్ లీకేజీకి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నర్సింహులపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కేవీపీఎస్, ఎన్ఎస్‌యూఐ సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువకులపై కేంద్ర ప్రభుత్వం లాఠీచార్జ్ చేయడం మరియు టియర్ గ్యాస్ ప్రయోగించడం అత్యంత అమానుషమన్నారు. బీజేపీ హయాంలో దేశవ్యాప్తంగా 150కి పైగా ప్రశ్నపత్రాలు లీకై విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేస్తున్న యువతపై దౌర్జన్యాలు చేయడం మానుకుని, వెంటనే కేంద్ర మంత్రి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ మాజీ అధ్యక్షుడు అవుల దిలీప్ కుమార్, కేవీపీఎస్ జిల్లా నాయకులు మందుల యాకూబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆల్వాల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ చిర్ర సతీష్ గౌడ్, డోనికేని ఉపేందర్, యువజన అధ్యక్షుడు నిమ్మల శ్రీను, బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకులు బండి రమేష్, నాయకులు కసాని వినయ్, జంపాల శ్రీకాంత్, యాట రోహిత్, తరాల అఖిల్, కుమారస్వామి తదితరులు పాల్గొని నిరసనకు సంఘీభావం తెలిపారు.




# నూతన మార్కెట్ కాంప్లెక్స్ స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే

## మార్కెట్ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకారం



**బోయిన్పల్లి, జూలై 24,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
బోయిన్ పల్లిలో నూతనంగా నిర్మించనున్న మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీగణేష్.బోయిన్ పల్లి కూరగాయల మార్కెట్ లో నూతనంగా జి౦1లో కట్టనున్న 18 షాపులకు సంబంధించిన స్థలాన్ని ఎమ్మెల్యే శ్రీగణేష్ శుక్రవారం పరిశీలించారు. బోయిన్ పల్లి మార్కెట్ అభివృద్ధికి సహకరిస్తున్న మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే జిల్లా ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఈ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా బోయిన్ పల్లి మార్కెట్ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మార్కెట్ కమిటి ఛైర్మన్ ఆనందబాబు , సెక్రటరీ వెంకటేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చెత్త వల్ల దుర్గంధం

## -ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం

### నందమూరి నగర్ సర్వీస్ రోడ్డుపై ప్రజల నిర్లక్ష్యం




**బోయిన్పల్లి చెకపోస్ట్, జూలై 24, హైదరాబాద్ పల్స్ న్యూస్:**
కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని బోయిన్పల్లి ప్రాంతంలో గల నందమూరి నగర్ సర్వీస్ రోడ్లో గత కొన్ని రోజుల నుండి ప్రజలు చెత్తను వేస్తున్నారు. దీని వల్ల అక్కడ ఉన్న దుకాణ సముదాయాలు, సర్వీస్ రోడ్లో వెళ్లే వాహన దారులకు దుర్గంధం, కుక్కల, మేకల సంచారం వల్ల తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది.నేషనల్ హైవే 44 సర్వీస్ రోడ్డు కాబట్టి వాహనాల రాకపోకలు, పక్కనే కార్ల, స్పోర్ట్స్ షో రూమ్ కాంప్లెక్సు ఉన్నందున దుర్గంధం వల్ల ఉండలేక పోతున్నారని హైదరాబాద్ పల్స్ పత్రిక ద్వారా తెలిపారు. ఈ సమస్యను వెంటనే కంటోన్మెంట్ బోర్డు అధికారులు, సిబ్బంది స్పందించి ఇక్కడ చెత్తను వెంటనే తొలగించి, భవిష్యత్లో చెత్త వేయకుండా చూడాలని అక్కడ ఉన్న వర్తకులు,యజమానులు కోరుతున్నారు.

# జోగి రమేశ్ కుటుంబంపై మరో వివాదం...

## పోలీసులకు ఫిర్యాదు చేసిన కోడలు మేఘన



మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత జోగి రమేశ్ కుటుంబం తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటోంది. తనను వరకట్నం కోసం వేధిస్తున్నారని, శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నారని ఆరోపిస్తూ ఆయన కోడలు మేఘన పోలీసులను ఆశ్రయించారు. ఆమె ఫిర్యాదు మేరకు జోగి రమేశ్, ఆయన కుమారుడు రాజీవ్ సహా కుటుంబ సభ్యులు 11 మందిపై పోలీసులు గృహ హింస కేసు నమోదు చేశారు.వివరాల్లోకి వెళితే, జోగి రమేశ్ కుమారుడు రాజీవ్‌తో మేఘనకు గత ఏడాది మే నెలలో వివాహం జరిగింది. పెళ్లైన కొన్నాళ్ల నుంచే అదనపు కట్నం కోసం భర్త రాజీవ్, అత్తమామలు, ఇతర కుటుంబ సభ్యులు తనను వేధించడం ప్రారంభించారని మేఘన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయితీలు జరిగినా ఫలితం లేకపోయిందని, వేధింపులు మరింత ఎక్కువయ్యాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ క్రమంలోనే తనకు ప్రాణహాని ఉందని భావించిన మేఘన, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు ఆధారంగా పోలీసులు గృహ హింస, వరకట్న వేధింపులు, మోసం, హత్యాయత్నం వంటి తీవ్రమైన సెక్షన్ల కింద జోగి రమేశ్, ఆయన కుమారుడు రాజీవ్ సహా మొత్తం 11 మందిపై కేసు నమోదు చేశారు.ఈ కేసుపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, సాక్ష్యాధారాలు సేకరించి త్వరలోనే నిందితులను విచారిస్తామని ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపారు.

## రాజ్యసభ ముందుకు వందేమాతరం బిల్లు.. విపక్షాల ఆందోళన




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, వెబ్‌డెస్క్:** పార్లమెంట్ వేదికగా మరో కీలక బిల్లుపై రగడ మొదలైంది. దేశభక్తి గేయమైన వందేమాతరం గౌరవాన్ని కాపాడేందుకు ఉద్దేశించిన వందేమాతరం బిల్లును కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ శుక్రవారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రకారం వందేమాతరాన్ని అవమానించే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టం రూపకల్పన చేశారు. వందేమాతరం గేయాన్ని అవమానిస్తే జైలుశిక్ష విధించడంతో పాటు, ఇకపై ఈ గేయాన్ని ఎక్కడ ఆలపించినా పూర్తిగా మాత్రమే పాడాలనే కఠిన నిబంధనను కూడా బిల్లులో పొందుపరిచారు.

**విపక్షాల నిరసన – సభ తీవ్ర వాయిదా:**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. బిల్లులోని నిబంధనలపై ఆందోళన వ్యక్తం చేస్తూ విపక్ష సభ్యులు సభలో నిరసనకు దిగారు. దీంతో విపక్షాల ఆందోళనతో సభా కార్యక్రమాలు స్తంభించిపోవడంతో, చైర్మన్ రాజ్యసభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. వందేమాతరం బిల్లుపై సోమవారం సభలో పూర్తిస్థాయి చర్చ జరగనుంది. ప్రభుత్వం దీనిని చట్టంగా మార్చాలని పట్టుదలతో ఉండగా, ప్రతిపక్షాలు మాత్రం తమ నిరసనను కొనసాగించే అవకాశం కనిపిస్తోంది.

## పటాన్చెరులో విద్యార్థుల ర్యాలీ... ధర్నా చౌక్‌కు కదిలిన యువతరం

### గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో 300కు పైగా కార్లు, వందలాది ద్విచక్ర వాహనాలు






**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 24 :**
కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం; విద్యార్థుల జీవితాలతో చెలగాటం చేస్తున్నారని విమర్శ బిజెపి పాలనలో 12 సంవత్సరాల్లో 158 పరీక్ష పేపర్ లీక్– గుండెలో రగిలిన గూడెంన్యాయమే కోరుతూ జంతర్ మంతర్ వేదికపై లక్షలాదిమంది పోరాటం– కేంద్రం లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ పై అవేదన ప్రశ్నించడమే ఇంతకే నేరమా? – ప్రజాస్వామ్యానికి ప్రశ్నార్థకంబిఆర్ఎస్ కాంప్లీట్ మద్దతు: విద్యార్థుల పోరాటానికి పటాన్చెరు పార్టీ పూర్తి తోడ్పాటు ఆదర్శ్ రెడ్డి, స్థానిక నేతలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జిఎంఆర్ కన్వెన్షన్ నుంచి రాష్ట్రేశ్వర రంగంలో ర్యాలీ–శీ ధర్నా చౌక్ – బహిరాంగం శాంతియుతంగా నిర్వహించబడినట్లు అధికారులు వివరాలుప్రశ్నాపత్రాల లీక్‌పై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై ఆరోపణలు; పారదర్శకత లేకపోవడమే నేటి సంక్షోభం.విద్యార్థుల భవిష్యత్తు అపాయమైందని గూడెం మహిపాల్ రెడ్డి ఆవేదన.

## విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: ఎన్.ఎస్.యూ.ఐ

### విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, సికింద్రాబాద్ :**
నీట్ పరీక్ష లీక్ తో 20 మంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమై విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నాడు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరిధిలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. విద్యార్థి సంఘాల నాయకులు స్కూళ్లు కాలేజీలకు వెళ్లి విద్య వ్యవస్థలోని లోపాలను వివరించి ఆ లోపాలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని అందుకే తమ గొంతు వినిపించడానికి బంద్ నిర్వహిస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు ముకుల్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



## కాక్రోచ్ ఉద్యమంలో కాక్రోచుల్లేరు, విద్యార్థుల్లేరు.. వాళ్లంతా సంఘ విద్రోహ శక్తులే..!

### బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, తెలంగాణ బ్యూరో:**
ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ఆందోళనలు కాక్రోచ్‌లు, విద్యార్థులు చేస్తున్నవి కావని.. వాళ్లంతా సంఘ విద్రోహ శక్తులేనని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అండతో, విద్యార్థుల ముసుగులో 50 ఏళ్లు పైబడిన కొందరు దేశద్రోహ శక్తులు, వామపక్ష విద్యార్థి సంఘాలు, తుకుడే తుకుడే గ్యాంగ్, ఖలిస్తాన్ మద్దతుదారులు ఈ ధర్నాలు చేస్తున్నారని ఆరోపించారు. నీట్‌కు, ఆర్టికల్ 370కి, ఖలిస్తాన్ నినాదాలకు ఏం సంబంధం? అని ప్రశ్నించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు.

**విద్యార్థులపై మోదీకి ఎంతో గౌరవం ఉంది..**
పోలీసుల మీద దాడులు చేస్తూ, దేశ భద్రతకు ముప్పు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్న వారిని విద్యార్థులుగా ఎలా పరిగణిస్తాం? ఇదంతా నరేంద్ర మోదీ మూడో విజయాన్ని, బీజేపీ ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక చేస్తున్న కుట్ర మాత్రమే. యువతే దేశ శక్తి అని నమ్మే మోదీకి, బీజేపీకి విద్యార్థులపై ఎనలేని గౌరవం ఉంది. కానీ, విద్యార్థుల పేరుతో దేశాన్ని విడగొట్టాలని చూసే విద్రోహ శక్తులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించం.

**ఇప్పుడు ధర్నా ఏందన్నా?**
పేపర్ లీక్ కాలేదు. కొంతమంది పేపర్లు దొంగతనం చేశారు. కొన్ని సంస్థలకు, వ్యక్తులకు లాభం చేకూర్చాలనే చేశారు. పేపర్ లీకైనట్లు టీవీల్లో, సోషల్ మీడియాలో రాలేదు. ప్రతేక ఏజెన్సీస్ విచారణ చేస్తున్నయ్. ప్రొఫెసర్లతో సహా 17 మంది ఇప్పటికే అరెస్టు అయ్యారు. నీట్‌ను రద్దు చేసినం, మళ్లీ పరీక్ష పెట్టినం.. రిజల్ట్ కూడా వచ్చింది. ఇప్పుడు ధర్నా ఏందన్నా? నీట్ రాసిన విద్యార్థులంతా సంతోషంగా ఉన్నరు. జంతర్‌మంతర్ వద్ద జరిగిన ధర్నాలో నీట్ విద్యార్థులు ఎవరన్నా ఉన్నరా? రాజు బలవంతుడైనప్పుడు దేశంలోని దొంగలందరూ ఒకతాటిపైకి వస్తరు అని ఆయన వ్యాఖ్యానించారు.దేశం దగ్గరి నుంచి ప్రపంచ వేదికలపై ప్రధాని మోదీ యువ శక్తి గురించి మాట్లాడారు. 58 ఏండ్ల యువకుల గురించి మేం మాట్లాడం. వారిని యువకులు అనుకుంటలేం. కాక్రోచ్ ఉద్యమంలో కాక్రోచ్‌లు లేరు.. విద్యార్థులు లేరు. సంఘ విద్రోహ శక్తులే ఉన్నరు అని ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు.




## మొరంపల్లి బంజర్ సంతలో గుత్తేదారుల ఇష్టారాజ్యం

**సంత పేరుతో దండుకుంటున్న గుత్తేదారులు..!**
**మేకలు, గొర్రెలకు రూ.180...**
**తాడుకు రూ.200 వసూలు?**
**చీటీలపై మొత్తం నమోదు**
**చేయకపోవడంపై విమర్శలు**
**అధిక వసూళ్లతో రైతులు, వ్యాపారుల ఆవేదన**
**గుత్తేదారులకు కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు**
**ప్రశ్నించిన వారిపైనే విమర్శలు**
**చేస్తున్నారంటూ అసంతృప్తి**
**విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని**
**ప్రజల డిమాండ్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొరంపల్లి బంజర్ వారాంతపు సంతలో గుత్తేదారుల వ్యవహారశైలిపై రైతులు, పశువుల వ్యాపారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంత నిర్వహణ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా అధిక రుసుములు వసూలు చేస్తూ ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలకు సేవలు అందించాల్సిన గుత్తేదారులు, సంతను ఆదాయ వనరుగా మార్చుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రుసుముల ప్రకారం మేకలు, గొర్రెలకు రూ.180 మాత్రమే వసూలు చేయాల్సి ఉండగా, పశువులను కట్టేందుకు ఉపయోగించే తాడుకు మాత్రం రూ.200 వరకు వసూలు చేస్తున్నారని వ్యాపారులు చెబుతున్నారు. జీవాల కంటే తాడుకే ఎక్కువ రుసుం వసూలు చేయడం ఏ నిబంధన ప్రకారమని వారు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వసూళ్లు రైతులను, చిన్న వ్యాపారులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వసూలు చేసిన చీటీలపై పూర్తి వివరాలు, ముఖ్యంగా వసూలు చేసిన మొత్తం నమోదు చేయడం లేదని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో రోజుకు ఎంత మొత్తం వసూలు చేస్తున్నారు? ఆ డబ్బు లెక్కలు ఎలా నిర్వహిస్తున్నారు? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చీటీల్లో పారదర్శకత లేకపోవడం వల్ల అక్రమాలకు అవకాశం కలుగుతోందని సంతకు వచ్చే వారు అంటున్నారు. సంతలో తాగునీరు, పారిశుధ్యం, నీడ, పార్కింగ్ వంటి కనీస సౌకర్యాలు కూడా సరిగా లేవని రైతులు చెబుతున్నారు. ఒకవైపు సౌకర్యాలు కల్పించకుండా, మరోవైపు రుసుములు మాత్రం పెంచుతూ ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ప్రతి వారం సంతకు వచ్చే వందలాది మంది రైతులు, పశువుల వ్యాపారుల నుంచి భారీ మొత్తంలో వసూళ్లు జరుగుతున్నాయని, కానీ అందుకు తగిన సౌకర్యాలు కనిపించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. అధిక వసూళ్లు జరుగుతున్నాయని తెలిసినా కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు గుత్తేదారులపై చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. అక్రమాలను అడ్డుకోవాల్సిన వారు మౌనంగా ఉండడం వల్లే గుత్తేదారులు మరింత రెచ్చిపోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాన్ని ప్రశ్నించే వారిపైనే విమర్శలు గుప్పిస్తున్నారని కూడా కొందరు ఆరోపిస్తున్నారు.గుత్తేదారుల వ్యవహారంపై సంబంధిత శాఖలు సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని రైతులు, వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక రుసుములు వసూలు చేసినట్లు తేలితే గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, సంత నిర్వహణలో పూర్తి పారదర్శకత తీసుకురావాలని కోరుతున్నారు.




## రెచ్చిపోతున్న మట్టి మాఫియా.!

### స్థానిక ప్రజా ప్రతినిధులు పోలీసుల సహకారం మెండు

### అక్రమ మట్టి మాఫియా పై సమాచారం ఇచ్చిన కన్నెత్తి చూడని పోలీస్ శాఖ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
బుర్గంపహాడ్ మండల పరిధిలోని జింకలగూడెం ఈ గ్రామం వద్ద సీతారామ కెనాల్ మట్టి మాఫియా కాసుల పంట కురిపిస్తుంది. నిత్యం జెసిబి లతో లారీలతో ఇష్టానుసారంగా చచ్చిపోయి అక్రమ మట్టి రవాణా చేస్తూ ధనార్జనే ధ్యేయంగా దూసుకుపోతున్న మట్టి మాఫియాను అడ్డుకునే అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గాని లేరా అని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు రాత్రి పగలు తేడా లేకుండా రెచ్చిపోతూ అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న అక్రమార్కుల గురించి ఇరిగేషన్ శాఖ వారికి పోలీస్ శాఖ వారికి సమాచారం అందిన కన్నెత్తి చూసే సాహసం చేయట్లేదని మండల ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. సమాచారం ఇచ్చిన వస్తాము చూస్తాము అనే సమాధానం తప్ప చర్యలు శూన్యం అనే విమర్శలు లేకపోలేదు. మండలంలో జోరుగా సాగుతున్న మట్టి మాఫియా కు అధికారుల అండదండలే కాక ప్రజాప్రతినిధుల మద్దతు భారీగానే ఉన్నట్టు తెలుస్తుంది. సీతారామ కెనాల్ మట్టిని అక్రమంగా రవాణా చేస్తూ ప్రభుత్వ సంపదను అడ్డంగా దోచుకుని లక్షలు పోగు చేసుకుంటున్నారని ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరింపులకు సైతం దిగుతున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇది ఇలానే కొనసాగితే ప్రభుత్వ సంపదను కొల్లగొట్టి ప్రభుత్వానికి భారీ నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని తక్షణమే ఇటువంటి అక్రమ రవాణా పై సంబంధిత శాఖ రెవిన్యూ శాఖ పోలీస్ శాఖ వారు ఉక్కు పాదం మోపి అక్రమ మట్టి మాఫియాను అరికట్టాల్సిన బాధ్యత అందరి మీద ఉందని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.



## ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

### జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి కీలక రహదారి ప్రాజెక్టులపై వినతులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, జహీరాబాద్ :**
బీఆర్ఎస్ పార్లమెంటరీ నేత వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర మంత్రికి ఎమ్మెల్యేలు మాణిక్ రావు, చింతా ప్రభాకర్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ లు వినతిపత్రాలు అందజేశారు.జహీరాబాద్ – బీదర్ రహదారిని జాతీయ రహదారిగా గుర్తించి, నాలుగు లేన్లుగా విస్తరించాలని విజ్ఞప్తి చేసారు.పెరుగుతున్న పారిశ్రామిక, వాహన రద్దీ దృష్ట్యా జహీరాబాద్ – సంగారెడ్డి (ఎన్హెచ్ –65)ని ఆరు లేన్లుగా మార్చాలని కోరారు.కోహీర్ మండలం దిగ్వాల్ వద్ద ప్రతిపాదించిన ఫ్లైఓవర్/అండర్‌పాస్‌ను 30 మీటర్లకు పొడిగించి, సర్వీస్ రోడ్లు నిర్మించాలన్నారు. జహీరాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఊతమిచ్చే కీలక రహదారి ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని బీఆర్ఎస్ నేతలు కోరారు.న్యాల్కల్ మండలంలో నిమ్జ్, జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ, ఇతర లాజిస్టిక్స్ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఈ మార్గంలో ప్రతిరోజూ 2 వేలకు పైగా వాహనాల రాకపోకలు సాగిస్తున్నాయని మంత్రికి వివరించారు. జహీరాబాద్, కోహీర్, న్యాల్కల్, ఝరాసంగం, మొగుడంపల్లి ప్రాంత ప్రజలు మెరుగైన వైద్యం కోసం బీదర్‌లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు ఈ రోడ్డు మార్గం ద్వారా వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ప్రస్తుతమున్న రెండు లేన్ల రోడ్డు ట్రాఫిక్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రోడ్డును నాలుగు లేన్లుగా విస్తరిస్తే.. అత్యవసర వైద్య సేవలు వేగవంతం కావడంతో పాటు, రవాణా ఖర్చులు తగ్గి రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల సామాజిక, ఆర్థిక అభివృద్ధి వేగవంతం అవుతుందని వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ శివకుమార్ లు పేర్కొన్నారు.



# నీట్ యూజీ లీకేజీకి నిరసనగా డోర్నకల్‌లో విద్యాసంస్థల బంద్

**హైదరాబాద్ పల్స్, జూలై 24, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
నీట్ యూజీ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా వ్యక్తమవుతున్న నిరసనల నేపథ్యంలో శుక్రవారం డోర్నకల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ, ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యండి అశ్వక్, పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్, మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాబా, ఉపాధ్యక్షులు హరికృష్ణ,శీలం శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ కొండేటి రాజకుమారి హరినాథ్, నాయకుడు దాసరి నాని నాయకత్వంలో కార్యకర్తలు పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలను సందర్శించి బంద్‌కు మద్దతు కోరారు. ఈ సందర్భంగా నిరసన వ్యక్తం చేసిన నాయకులు మాట్లాడుతూ, దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రవేశ పరీక్షల్లో ఒకటైన నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ విద్యా వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీసిందన్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఎంతో కష్టపడి, సంవత్సరాల పాటు శ్రమించి పరీక్షలకు సిద్ధమవుతుంటే, కొందరి నిర్లక్ష్యం, అవినీతి కారణంగా వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడం బాధాకరమని పేర్కొన్నారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలకు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా, ఢిల్లీలో తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై బలప్రయోగం చేసిన పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థుల గొంతును అణచివేయడం సమంజసం కాదని, బాధ్యులైన పోలీసు అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డోర్నకల్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్‌కు సహకరించగా, కాంగ్రెస్ పార్టీ, ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ యువత భవిష్యత్తును కాపాడేందుకు పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను అమలు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్ హేమలత,వీరన్న,కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్,నంద, రాము రెడ్డబోయిన శంకర్, లక్మణ్, ఎడమకంటి రవి తదితరులు పాల్గొన్నారు



## ఢిల్లీ విద్యార్థులపై దాడులను ఖండిస్తూ..

# కాక్రోచ్ జనతా పార్టీకి మద్దతుగా టీఆర్‌పీ నిరసన






**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, శేరిలింగంపల్లి :**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న మరియు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి బంధారపు నరసయ్య గౌడ్ ఆదేశాల మేరకు, ఢిల్లీలో విద్యార్థులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ, వారికి సంఘీభావం ప్రకటిస్తూ కాక్రోచ్ జనతా పార్టీకి మద్దతుగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి జిల్లా కార్యాలయం నుంచి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టీఆర్‌పీ రంగారెడ్డి జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అల్విన్ ఎక్స్ రోడ్ వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం ర్యాలీ చేపట్టారు. ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థుల గొంతును అణిచివేసే చర్యలు సమంజసం కాదని, విద్యార్థులపై జరుగుతున్న దాడులను వెంటనే నిలిపివేసి వారి హక్కులు, భద్రతను పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులే దేశ భవిష్యత్తుకు పునాది అని, వారి స్వేచ్ఛ, భద్రత, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యల ను అణిచివేతతో కాకుండా చర్చలు, ప్రజాస్వామ్య పద్ధతుల్లో పరిష్కరించాలని పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో టీఆర్‌పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, రాష్ట్ర ఐక్య వేదిక అధ్యక్షులు భేరి రామ్‌చందర్, విజయలక్ష్మి, వాసుకి, పానుగోటి సందీప్, యాప్రాల్ రాజు, పద్మ, శ్రీకాంత్, శాగంటి శ్రీనివాస్, సంగమ్మ, మంగమ్మ, యాది, తిరుమల్, ప్రశాంత్ నగర్, బసవతారక నగర్ కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# పకృతి పగబట్టింది ...పసికందుతో సహా 13 మంది దుర్మరణం.!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, హిమాచల్ ప్రదేశ్ :**
దేవభూమిగా పిలిచే హిమాచల్ ప్రదేశ్‌లో పకృతి పగబట్టింది. పచ్చని కొండల నడుమ రాకపోకలు సాగిస్తున్న అమాయక ప్రయాణికులపై మృత్యువు కొండచరియల రూపంలో విరుచుకుపడింది. రోడ్డు మూతపడటంతో రాత్రంతా ఒకేచోట వేచి చూసి, తెల్లవారాక దారి తెరచుకోవడంతో ఊపిరిపీల్చుకుని ప్రయాణం మొదలుపెట్టిన ప్రయాణికులను విధి వంచించింది. లాహౌల్-స్పితి జిల్లాలోని సాన్సారీ-కిల్లార్-తాండి మార్గంలో కాదు నాలా సమీపంలో శనివారం చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో టాటా సుమో వాహనంపై భారీగా బండరాళ్లు, మట్టిచరియలు పడి క్షణాల వ్యవధిలో వాహనం నుజ్జునుజ్జయ్యిపోయింది.ఈ వాహనంలో మొత్తం 15 మంది ప్రయాణిస్తున్నారు. ఉదయ్‌పూర్ నుంచి పాంగి ప్రాంతానికి వెళ్తుండగా కొండపై నుంచి ఉన్నట్టుండి భారీ రాళ్లు పడటంతో లోపల ఉన్నవారికి కనీసం బయటకు పరిగెత్తే అవకాశం కూడా దక్కలేదు. ఈ ప్రమాదంలో ఆరు నెలల చిన్నారితో



సహా ఏకంగా 13 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. భారీ యంత్రాల సహాయంతో శిథిలాలను తొలగించి, మృతదేహాలను బయటకు తీశారు. ప్రమాదం నుంచి ఇద్దరు సురక్షితంగా బయటపడగా, తీవ్రంగా గాయపడిన ఒకరిని ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

**నీళ్లు తాగేందుకు ఆగిన కుటుంబంపై విరుచుకుపడ్డ రాయి!**

ఇదే రోజు మండీ జిల్లాలోనూ మరో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. కుల్లు జిల్లా సుల్తాన్‌పూర్ ప్రాంతానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన సభ్యులు రెండు వాహనాల్లో ప్రసిద్ధ సింసా దేవి ఆలయానికి దర్శనానికి బయలుదేరారు. మార్గమధ్యంలో గుమ్మ సమీపంలో దాహం వేయడంతో రోడ్డు పక్కన వాహనాలు ఆపి నీళ్లు తాగుతున్నారు. ఆ సమయంలో కొండపై నుంచి అనూహ్యంగా ఒక పెద్ద బండరాయి దూసుకొచ్చి వారిపై పడింది. ఈ దుర్ఘటనలో రామేశ్వరి శర్మ అనే మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, కుటుంబంలోని మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు.

**కొండ ప్రాంతాల్లో ప్రయాణాలంటే వణుకు!**

హిమాచల్ కొండ ప్రాంతాల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ఈ ప్రమాదాలు స్థానికులతో పాటు పర్యాటకులను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. మృతుల కుటుంబాలకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సానుభూతి తెలిపారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున వర్షకాలం, ప్రయాణాల సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.


## ఒక్క ఫోన్ కాల్‌తో చెలరేగిన ప్రకంపనలు.!

# బంగ్లాదేశ్ ప్రెసిడెంట్ షహాబుద్దీన్ రాజీనామా

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24 :**
బంగ్లాదేశ్ రాజకీయాల్లో మరోసారి తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఆ దేశ అధ్యక్షుడు మహమ్మద్ షహాబుద్దీన్ తన పదవికి హఠాత్తుగా రాజీనామా చేయడంతో బంగ్లా రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. బంగ్లా రాజ్యాంగంలోని ఆర్టికల్ 50(3) నిబంధనల ప్రకారం.. ఆయన స్పీకర్ కు సంతకంతో కూడిన రాజీనామా లేఖను సమర్పించారు. నిజానికి ఆయన ఐదేళ్ల పదవీ కాలం 2028 ఏప్రిల్ వరకు ఉన్నప్పటికీ.. దాదాపు రెండేళ్ల ముందే పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.

కొంపముంచిన రహస్య ఫోన్ కాల్!

మహమ్మద్ షహాబుద్దీన్ మే నెలలో వైద్య పరీక్షల కోసం లండన్ వెళ్లిన సమయంలో భారత్ లో తలదాచుకుంటున్న మాజీ ప్రధాని షేక్ హసీనాతో ఫోన్ ద్వారా మాట్లాడేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయం వెలుగులోకి రావడం బంగ్లా రాజకీయ వర్గాల్లో కలకలం రేగింది. ఈ ఫోన్ సంభాషణల అనంతరం షేక్ హసీనా తాను మళ్లీ స్వదేశానికి తిరిగిరానున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ ఏడాది డిసెంబర్లో తాను బంగ్లాదేశ్ చేరుకుంటానని వెల్లడించారు.షేక్ హసీనా తిరిగి రావడం వెనుక అధ్యక్షుడు మహమ్మద్ షహాబుద్దీన్ హస్తం ఉందనే ఆరోపణలు బలపడటంతో బంగ్లాదేశ్ లోని ప్రస్తుత ప్రభుత్వం ఆయనపై తీవ్ర ఒత్తిడి చేసింది. ఆయన రాజీనామా చేయాల్సిందేనని బీఎన్పీ వర్గాలు డిమాండ్ చేశాయి. ఈ ఒత్తిళ్ల నేపథ్యంలో ఆయన రాజీనామాకు సిద్ధపడినట్లు సమాచారం. బంగ్లా భవన్లో జరిగిన ఉన్నతాధికారుల సమావేశంలోనే ఆయన రాజీనామా సంకేతాలు ఇచ్చారు. ఆ తర్వాత అధికారికంగా తన రాజీనామా లేఖను స్పీకర్ కు సమర్పించారు. హసీనాతో ఒక్క



ఫోన్ కాల్ వ్యవహారం అధ్యక్షుడి పదవినే బలితీసుకోవడం బంగ్లా రాజకీయాల్లో చర్చనీయాశంగా మారింది.గతంలో షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ హయాంలోనే (2023 ఏప్రిల్ 24న) ఆయన 22వ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. అధికార మార్పిడి తర్వాత కూడా పదవిలో కొనసాగిన ఏకైక రాజకీయ నేత ఆయనే కావడం గమనార్హం.

# కేటీఆర్ జన్మదినం సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ

### రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, జహీరాబాద్ :**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పేద వితంతు మహిళలకు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం ఉచితంగా చీరలు పంపిణీ చేసారు. తెలంగాణాలో రైతులు సమస్యల్లో ఉన్నారని, విద్యార్థులు తమకు జరిగిన అన్యాయంపై నిరసన వ్యక్తం చేస్తుంటే ప్రభుత్వం వారిపై ఉక్కుపాదం మోపుతూ అణిచి వేస్తున్నందున కేటీఆర్ తన పుట్టిన రోజును ఎవ్వరు నిర్వహించవద్దని సూచించారన్నారు. దీనిని అనుసరించి జహీరాబాద్ లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం ఆధ్వర్యంలో పేద వితంతు మహిళలకు చీరలను పంపిణీ చేసారు. కేటీఆర్ కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన సేవలు తెలంగాణకు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు శంకర్, స్వామిదాస్, ఈశ్వరప్ప, యస్.గోపాల్, మల్లేశం, చెంగల్ జైపాల్, యండి. సలీమ్, హసన్ పర్వాన, రాజేందర్, పెంటన్న, అబ్దుల్ గఫార్, యస్.శ్రీనివాస్, హరీష్, పవన్ రాథోడ్, క్రిష్ణ పవార్, మేఘ నాథ్, రాజమ్మ, మంజుళ, చంద్రకళ, ఇంద్రమ్మ, పద్మావతీ, కిష్టమ్మ, రాచమ్మ, నిర్మల, అనుసుజ, రిజ్వాన, జి.గంగమ్మ, సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

# ఎం.సీ.ఎం.ఈ లో వైభవంగా జగన్నాథ రథయాత్ర వేడుకలు

### ఒడియా పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ





**జూలై 24, తిరుమలగిరి,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని తిరుమలగిరి ఆర్మీ ఎంసీఎంఈ కేంద్రంలో ఒడియా పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్మీ అధికారులు శ్రీ జగన్నాథ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన రథయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంలో జై జగన్నాథ నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒడియా సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, వేడుకలకు వచ్చిన వారిని అలరించాయి.ఈ కార్యక్రమంలో ఒడియా పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రశ్మిరంజన్ మహాపాత్ర, కమిటీ సభ్యులు, ఆర్మీ అధికారులు, ఒడియా సంఘ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.




# నకిలీ నంబర్ ప్లేట్లపై హైదరాబాద్ పోలీసుల ఉక్కుపాదం.. ఆరుగురిపై క్రిమినల్ కేసులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, తెలంగాణ డెస్క్:**
నకిలీ నంబర్ ప్లేట్లు, అనధికారిక రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లను ఉపయోగించే వాహనాలపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ట్రాఫిక్ ఆంక్షలు తప్పించుకునేందుకు, ఇతర కారణాల వల్ల కొందరు వాహనాల నంబర్ ప్లేట్లు మార్చి నగరంలో యథేచ్ఛగా తిరుగుతున్నారు. అలాంటి వాహనాలను గుర్తించి గత వారంలో ఐదు పోలీస్ స్టేషన్లలో ఆరుగురిపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. వారి వద్ద నుండి వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. కేసులు నమోదు చేసిన పోలీస్ స్టేషన్లలో జూబ్లిహిల్స్, మలక్ పేట్, బేగంబజార్, అబిడ్స్, కాచిగూడ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి.ప్రభుత్వం ఆమోదించిన రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు మాత్రమే వినియోగించాలని పోలీసులు హెచ్చరించారు. నంబర్లు మార్చడం, స్టిక్కర్లు అతికించడం లాంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. నంబర్ ప్లేట్ మార్చినా, నంబర్ మార్చినా తక్షణమే వాహనాన్ని స్వాధీనం చేసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఖచ్చితంగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. నంబర్ ప్లేట్లు మార్చిన వాహనాలు స్వాధీనం చేసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిరంతరాయంగా కొనసాగుతుందని చెప్పారు.

# పార్లమెంట్ మార్చ్ సీసీటీవీ ఫుటేజ్ రిలీజ్- షాకింగ్ దృశ్యాలు, బ్యారికేడ్ల బద్దలు..!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, సెంట్రల్ డెస్క్ :**
ఈ నెల 20న ఢిల్లీలో పార్లమెంట్ మార్చ్ కు కాక్రోచ్ జనతా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు భారీ ఎత్తున తరలివచ్చిన విద్యార్థులపై పోలీసులు భారీగా బలప్రయోగం చేసి గాయపరిచారన్న విమర్శలు వచ్చాయి. దీనిపై సుప్రీంకోర్టు కూడా ఇవాళ విద్యార్థుల పిటిషన్ ను విచారణకు స్వీకరించింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు ఈ నెల 20న పార్లమెంట్ మార్చ్ సందర్భంగా ఏం జరిగిందన్న దానిపై సీసీటీవీ కెమెరాల ఫుటేజ్ ను విడుదల చేశారు.ఈ సీసీటీవీ ఫుటేజ్ లో విద్యార్థులు భారీ ఎత్తున మార్చ్ గా వస్తుండగా.. పోలీసులు భారీగా బ్యారికేడ్లు పెట్టి వారిని అడ్డగించిన దృశ్యాలు ఉన్నాయి. అలాగే పోలీసులతో వాగ్వాదం తర్వాత విద్యార్థులు బ్యారికేడ్లను బద్దలు కొట్టి ముందుకు వెళ్తున్న దృశ్యాలు, అలాగే పోలీసులపై భారీ ఎత్తున రాళ్లు రువ్వుతున్న వీడియోలు కూడా కనిపిస్తున్నాయి. అలాగే రోడ్ల పక్కన నిలిపి ఉంచిన పోలీసు కార్లను విద్యార్థులు ధ్వంసం చేస్తున్న దృశ్యాలు కూడా ఇందులో ఉన్నాయి.ఢిల్లీ పోలీసులు విడుదల చేసిన సీసీటీవీ ఫుటేజ్ లలో ప్రధానంగా విద్యార్థులు తమపై దాడి చేసిన దృశ్యాలు మాత్రమే ఉన్నాయి. విద్యార్థులపై వారు దాడులు చేసిన దృశ్యాలు లేవు. అంటే ఉద్దేశపూర్వకంగానే ఢిల్లీ పోలీసులు ఈ వీడియాలను విడుదల చేయడం ద్వారా తమ తప్పేమీ లేదని చూపించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. కానీ విద్యార్థులు మాత్రం పోలీసులు తమపై దాడి చేసి గాయపరిచిన దృశ్యాలను ఇప్పటికే సోషల్ మీడియాలో భారీ ఎత్తున షేర్ చేశారు. వాటిపైనే ఢిల్లీ పోలీసులు విమర్శలు ఎదుర్కొంటున్నారు. అలాగే ఢిల్లీ పోలీసులు తాజాగా ఇన్ స్టాల్ చేసిన ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలపైనా విమర్శలు వస్తున్న నేపథ్యంలో విద్యార్థుల్ని ఇరుకునపెట్టేందుకు ఈ ఫుటేజ్ విడుదల చేసినట్లు అర్థమవుతోంది.

# మందుల సామెల్ వ్యాఖ్యలు బాధాకరం - కాంగ్రెస్ నాయకులు హీరెకర్ శ్రీను

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, కోమటిరెడ్డి సోదరులపై చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, అభిమానులను తీవ్రంగా బాధించాయని భువనగరి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు హీరెకర్ శ్రీను అన్నారు. కోమటిరెడ్డి సోదరులు మందుల సామెల్ రాజకీయ జీవితంలో కీలక పాత్ర పోషించారని, అలాంటి నాయకుల గురించి మాట్లాడేటప్పుడు సంయమనం, పరస్పర గౌరవం పాటించాలని ఆయన సూచించారు. వ్యక్తిగత విమర్శలకు బదులుగా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని, రాజకీయ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని శ్రీను కోరారు.



## విద్యార్థుల కేసు విచారణకు నిరాకరించలేదు:
# సీజేఐ సూర్యకాంత్ స్పష్టత



విద్యార్థుల నిరసనలకు సంబంధించిన కేసులో "మా సమయం వృథా చేయవద్దు" అంటూ సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ స్పష్టతనిచ్చారు. తాము విచారణకు ఎప్పుడూ నిరాకరించలేదని, సరైన రిట్ పిటిషన్ దాఖలు కానందునే ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందని ఆయన వివరించారు.నీట్-యూజీ 2026 పేపర్ లీక్ ఆరోపణలు, 'సంసద్ చలో' మార్చ్ సందర్భంగా విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యలకు వ్యతిరేకంగా ఓ న్యాయవాది అత్యవసర విచారణ కోరారు. అయితే, అది పూర్తిస్థాయి రిట్ పిటిషన్ కాదని, కేవలం ఒక పేజీ వినతిపత్రం మాత్రమేనని ధర్మాసనం గుర్తించింది.ఈ అంశంపై సీజేఐ సూర్యకాంత్ మాట్లాడుతూ.. "సుప్రీంకోర్టు విచారణకు నిరాకరించిందనే తప్పుడు ప్రచారం జరిగింది. న్యాయస్థానం ఏ కేసు విచారణనూ తిరస్కరించదు. అసలు నా వద్దకు పిటిషనే రానప్పుడు, నేను ఎలా విచారణ జరుపుతాను? కేవలం ఒక పేజీ లేఖ సమర్పించి విచారణ జరపమంటే సాధ్యపడదు. సుప్రీంకోర్టు పిటిషన్ల దాఖలు ప్రక్రియను మేము ఉల్లంఘించలేం" అని స్పష్టం చేశారు. నియమ నిబంధనల ప్రకారం సరైన పిటిషన్లు దాఖలు చేస్తే చట్టప్రకారం న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఇదిలా ఉండగా, విద్యార్థులపై పోలీసుల బలప్రయోగానికి సంబంధించి ఇప్పటికే రెండు అధికారిక పిటిషన్లు దాఖలు చేసినట్లు సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, ఆ పిటిషన్లను జూలై 27, సోమవారం విచారణకు స్వీకరిస్తామని, వాటిని విచారణ జాబితాలో చేర్చాలని ఆదేశించింది.

# విశిష్ట పూజలతో వారాహి అమ్మవారి నవరాత్రుల ముగింపు

## శ్రీ గాయత్రీ జ్యోతిష్యాలయం ఆధ్వర్యంలో ఘనంగా పూజ కార్యక్రమాలు

**ఓల్డ్ బోయిన్పల్లి, జూలై 24,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
ఆషాడ మాసంలో ఆరాధించే అమ్మ వారు వారాహి అమ్మ వారు, తొమ్మిది రోజులు వివిధ రకాల పూలతో, అభిషేకాలతో ఆరాధించడం ప్రత్యేకత. సప్తమాతృకలలో ఒకరైన వారాహి అమ్మవారు సాక్షాత్తూ శ్రీ మహావిష్ణువు యొక్క వరాహావతారం నుంచి ఉద్భవించిన స్త్రీ శక్తి కాబట్టి దుష్టశిక్షణకు, శిష్టా రక్షణకు, భక్తులను సమస్తా బాధల నుంచి కాపాడటానికి రాత్రి వేళల్లో పూజలందుకునే అత్యంత శక్తివంతమైన దేవతగా పూజలు అందుకుంటున్న అమ్మ వారు వారాహి అమ్మ వారు.శ్రీ గాయత్రీ జ్యోతిష్యాలయం నిర్వహకులు బ్రహ్మశ్రీ రామేశ్వరపు దుర్గా ఫణి శర్మ ఈ నవరాత్రులు అనగా తేదీ 15-07-2026 నుండి తేదీ 23-07-2026 వరకు తన స్వగృహంలో భక్తి శ్రద్దలతో, భక్తుల గోత్ర నామాలతో తొమ్మిది రోజులు కుంకుమార్చన, పంచామృతాల పూజాలతో, వివిధ రకాల పత్రాలతో, కూరగాయలతో, కందదీపారాధనలతో వారాహి అమ్మ వారి విశిష్ట పూజలందుకున్నారు.ఈ నవరాత్రులలో పలువురు వారాహి భక్తులు బ్రహ్మశ్రీ రామేశ్వరపు దుర్గా ఫణి శర్మ ఆధ్వర్యంలో యజ్ఞ, హోమాది, ప్రత్యేక అలంకరణలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ రామేశ్వరపు దుర్గా ఫణి శర్మ హైదరాబాద్ పల్స్ పత్రికతో మాట్లాడుతూ ఈ నవరాత్రులలో వారాహి అమ్మ వారికీ విశేషా పూజ కార్యక్రమాలతో, శ్రీ గాయత్రీ జ్యోతిష్యాలయం భక్తులకు, సమస్త మానవాళి కూడా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వృద్ధిలోకి రావాలని అమ్మ వారికీ ప్రత్యేక పూజలు విశేషంగా, విశిష్టంగా నిర్వహించమని తెలిపారు.



## జంతర్ మంతర్ విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్‌ను
# ఖండిస్తూ విద్యా సంస్థలు బంద్ జయప్రదం

### ధర్మేంద్ర ప్రధాన్ ను బర్తరప్ చేయాలి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 24, నారాయణ ఖేడ్ :** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులు, యువజనులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు -ఎస్ఎస్ యు ఐ- డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలు బంద్ చేసి చనిపోయిన విద్యార్థిని ఫోటో కి పూల దండ వేసి నివాళు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ- ఏఐఎస్ఎఫ్ -ఏ ఎఫ్ డి ఎస్ -ఎన్ ఎస్ యు ఐ -నాయకులు స్వరాజ్, కుమార్, అశోక్ లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అత్యంత ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని తీవ్రంగా ఖండించారు.విద్యా వ్యవస్థలో పారదర్శకతను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ఆందోళనలను అణచివేసే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగుతాయని, ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాలను అణచివేయాలని చూస్తే మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు నాయకులు.




# పదేళ్ల జైలు, రూ. 10 కోట్ల జరిమానా: ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, సెంట్రల్ డెస్క్:**
దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తున్న విద్యా రంగ పరీక్షల పేపర్ లీకేజీ వివాదంపై కేంద్ర ప్రభుత్వం నష్ట నివారణ చర్యలను వేగవంతం చేసింది. ఈ సున్నిత సమస్యను పరిష్కరించేందుకు రెండంచెల వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఒకవైపు పేపర్ లీక్ మాఫియాపై ఉక్కుపాదం మోపేలా కఠినమైన చట్టాలను తీసుకువస్తూనే, మరోవైపు వీధుల్లో ఆందోళనలు చేస్తున్న విద్యార్థి సంఘాల ప్రతినిధులతో నేరుగా చర్చల ప్రక్రియను ప్రారంభించింది.ఈ క్రమంలోనే శుక్రవారం జరిగిన కేంద్ర మంత్రిమండలి సమావేశంలో పరీక్షల అక్రమాల నిరోధక బిల్లు సవరణలకు కీలక ఆమోదం లభించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సేవా తీర్థ్ లో వరుస సమావేశాలు జరిగాయి. భద్రతా వ్యవహారాలు, ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ అనంతరం కేంద్ర మంత్రివర్గం అత్యవసరంగా సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా పలు కీలక నిర్ణయాలను తీసుకుంది.పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్, 2024ను మరింత కఠినతరం చేసే ప్రతిపాదనలపై నిశితంగా చర్చించింది. అనంతరం దీన్ని యధాతథంగా ఆమోదించింది కేంద్ర కేబినెట్. ఈ చట్టంలో అనేక సవరణలు చేసింది. దీనికి సంబంధించిన ముసాయిదా బిల్లుపై ఆమోదముద్ర వేసింది. పార్లమెంట్‌లో వర్షాకాల సమావేశాలలో ఈ ముసాయిదా బిల్లును ప్రవేశపెట్టనుంది కేంద్రం. దీనికి సంబంధించి శరవేగంగా ఏర్పాట్లు చేపట్టింది కూడా.

**ప్రతిపాదిత నూతన నిబంధనలు, సవరణల ప్రకారం..**
పేపర్ లీకేజీలకు పాల్పడే నేరగాళ్లపై తీవ్రమైన చర్యలు తీసుకుంటారు. ఈ కేసుల సత్వర విచారణ కోసం ప్రత్యేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటికి పూర్తి చట్టపరమైన గుర్తింపును ఇవ్వడంతో పాటు.. మూడు నెలల పరిమిత వ్యవధిలోనే దర్యాప్తు పూర్తి చేసి త్వరితగతిన తీర్పులను వెలువరించేలా ప్రత్యేక అధికారాలను కల్పిస్తారు.ఇటువంటి తీవ్రమైన అక్రమాలకు పాల్పడే నిందితులకు గరిష్ఠంగా పదేళ్ల కఠిన జైలు శిక్ష పడుతంది. దీంతో పాటు 10 కోట్ల రూపాయల వరకు భారీ జరిమానా విధించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వీటన్నింటినీ కూడా కేంద్ర కేబినెట్ యధాతథంగా ఆమోదించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.మరోవంక.. నిరసనలు చేస్తోన్న విద్యార్థులతో ప్రభుత్వం చర్చల ద్వారా సామరస్య మార్గాలను వెదుకుతోంది. ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా దీనికి వేదికైంది. కేంద్ర మంత్రుల కార్యాలయాల్లో భేటీలకు నిరాకరించిన కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులు, తటస్థ వేదికపైనే చర్చ జరగాలని పట్టుబట్టారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పరీక్షల నిర్వహణ లోపాలపై స్పష్టమైన జవాబుదారీతనం ఉండాలని, విద్యార్థులపై నమోదైన కేసులను వెనక్కి తీసుకోవాలనేది వారి ప్రధాన డిమాండ్.




# ఎంబీబీఎస్, పీజీ సీట్లు
# మన దేశంలో ప్రతి 778 మందికి ఒక డాక్టర్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, సెంట్రల్ డెస్క్:**
భారతీయ వైద్య విద్య రంగంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. దేశంలో మౌలిక వైద్య సదుపాయాలను బలోపేతం చేయడమే కాకుండా, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిపుణులైన డాక్టర్ల కొరతను తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. గత రెండేళ్ల వ్యవధిలోనే వేలాది ఎంబీబీఎస్, పీజీ సీట్లు కొత్తగా అందుబాటులోకి వచ్చాయని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పష్టం చేసింది. ఈ మెరుగుదలతో భారత్‌లో డాక్టర్లు, జనాభా నిష్పత్తి ఎంతో ఆశాజనకంగా మారింది.

**భారీగా పెరిగిన ఎంబీబీఎస్, పీజీ సీట్లు!**
నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) గణాంకాల ఆధారంగా లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా స్పష్టమైన సమాధానం ఇచ్చారు. 2023-24 విద్యా సంవత్సరంలో దేశవ్యాప్తంగా 1,09,115గా ఉన్న ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య, ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరానికి నాటికి ఏకంగా 1,28,976కు చేరిందని తెలిపారు. అంటే దాదాపు 20 వేల వరకు కొత్త సీట్లు తోడయ్యాయి. ఇదే సమయంలో సూపర్ స్పెషాలిటీ కోర్సులకు సంబంధించిన పీజీ సీట్లు కూడా 86,360 స్థాయికి పెరగడం విశేషం.

**డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలను మించిన భారత్!**
ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం ప్రతి 1,000 మంది జనాభాకు కనీసం ఒక వైద్యుడు అందుబాటులో ఉండాలి. కానీ మన దేశంలో ఈ నిష్పత్తి అంతకంటే మెరుగ్గా ఉంటూ 1:778కి చేరిందని ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుతం మన వద్ద రికార్డుల ప్రకారం 15.35 లక్షల మంది అల్లోపతిక్ వైద్యులతో పాటు, 7.51 లక్షల మంది ఆయుష్ రంగానికి చెందిన నిపుణులు ఉన్నారు. వీరిలో 80 శాతం మంది రోగులకు సేవలు అందిస్తున్నారని అంచనా వేసినా.. డబ్ల్యూహెచ్ఓ నిర్దేశించిన ప్రమాణాల కంటే మెరుగైన స్థానంలో భారత్ నిలిచింది.

**ప్రవేశ పరీక్షలపై దృష్టి సారించాల్సిన సమయం!**
ఒకవైపు మెడికల్ సీట్ల సంఖ్య పెరుగుతుండటం హర్షణీయమైన అంశమే అయినప్పటికీ, ప్రవేశ పరీక్షల (నీట్) నిర్వహణ, పారదర్శకత విషయంలో తలెత్తుతున్న సందేహాలను కూడా అంతే వేగంగా నివృత్తి చేయాల్సి ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అత్యంత నాణ్యమైన, పారదర్శకమైన విద్యను అందిస్తేనే ప్రతిభావంతులైన యువతకు సరైన అవకాశాలు దక్కుతాయి.



# ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే మన బాధ్యత

## : మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**సర్ లో 100 శాతం ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేసిన బిఎల్ఎలకు నగదు ప్రోత్సాహకం...**

**బిఎల్ఎలను ఘనంగా సన్మానించిన మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో ఆలేరు నియోజకవర్గస్థాయి బిఎల్ఎలతో నాయకులు ఎస్ఐఆర్ కార్యక్రమం జెఎఎస్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్ లో 100% ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేసిన బిఎల్ఎ లకు నగదు ప్రోత్సాహకంతో పాటు ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఓటు హక్కుకు అర్హులైన ఒక్కరి పేరు కూడా ఓటరు జాబితా నుంచి మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత అధికార పార్టీగా కాంగ్రెస్ ప్రభుత్వంపై, పార్టీ శ్రేణులపై ఉందని స్పష్టం చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఏలు, బిఎల్ఓ లకు క్షేత్రస్థాయిలో ఫారాలు నింపించడం, ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను అభినందించారు. ఎన్నికల సమయంలో ఎలా జట్టుకట్టి పనిచేస్తారో అదే స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ఇప్పటికే 98.5 శాతం ఎన్యూమరేషన్ పూర్తవడం సంతోషకరమని, త్వరలోనే అది 99 శాతానికి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భువనగిరి నియోజకవర్గంలో 93 శాతం, నల్గొండలో 85 శాతం మేర ఓటరు నమోదు ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. నల్గొండ వంటి పట్టణ ప్రాంతాల్లో బయట ప్రాంతాల్లో నివసించే వారి సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ, బీఎల్ఏలు, బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను నింపడంలో విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ తరఫున బీఎల్ఓలందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఓటు అనేది ప్రతి పౌరుడికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులను ప్రశ్నించే హక్కును కల్పించే అత్యంత విలువైన ప్రజాస్వామ్య ఆయుధమని అన్నారు. ఓటు హక్కు ఉంటేనే వ్యక్తికి గౌరవంతో పాటు తన అభిప్రాయాన్ని నిర్భయంగా వ్యక్తం చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇంకా వారం రోజుల సమయం ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏలు మరింత కృషి చేసి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ ఒక్క అర్హుడి ఓటు కూడా నమోదు కాకుండా మిగిలిపోకూడదని అన్నారు. బయట ప్రాంతాల్లో ఉన్న ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఓటు హక్కు లేని ప్రజలకు ప్రజాప్రతినిధులను ప్రశ్నించే హక్కు ఉండదని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే శక్తి ఓటు హక్కుకే ఉందన్నారు. ఎన్నికలు తర్వాతి విషయం అయినప్పటికీ, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే ప్రస్తుతం మన ముందున్న ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఎన్నికల ప్రక్రియ అత్యంత కీలకమని అన్నారు. ఓటరు జాబితా పూర్తిస్థాయిలో, పారదర్శకంగా ఉండేందుకు చేపట్టిన సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బీఎల్ఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని పేర్కొన్నారు. 100 శాతం



ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేసి ఆదర్శంగా నిలిచిన బీఎల్ఏలను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి కృషికి గుర్తింపుగా నగదు ప్రోత్సాహకం అందించి సన్మానించడం ఎంతో సంతోషకరమని అన్నారు. ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆలేరు నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంలో కార్యకర్తలు, బీఎల్ఏలు సమర్థవంతంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. అనంతరం 100 శాతం ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేసిన బీఎల్ఏలకు తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకం అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఎల్ఏలు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# భువనగిరిలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ...

**లబ్దిదారులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆడబిడ్డల పెళ్లి భారం తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి – షాదీ ముబారక్ పథకం కింద ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం భువనగిరి పట్టణంలో ఘనంగా జరిగింది. పట్టణంలోని రావి భద్రా రెడ్డి గార్డెన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణంలోని వివిధ వార్డులు మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఆడబిడ్డల పెళ్లి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ, ఆడబిడ్డలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామని, భవిష్యత్తులోనూ ఇలాంటి పథకాలు ప్రజలకు చేరువ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ కృష్ణారెడ్డి, ఎంఆర్ఓ జగన్, పిసిసి సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తి, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, కోఆప్షన్ మెంబర్లు, పిఎసిఎస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజపేటలో ప్రభుత్వ జూనియర్.. డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలి...

**ప్రభుత్వ జూనియర్.. డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసే ఆలోచన స్థానిక ఎమ్మెల్యేకు లేదా?**

**కాంగ్రెస్ ఢిల్లీ డ్రామాలు బంద్ చేయలే...స్థానిక సమస్యలపై దృష్టి పెట్టలే!**

**బీజేపీ రాజపేట బీసీ మోర్చా మండల అధ్యక్షుడు కాకల నవీన్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 24, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఢిల్లీలో ఎక్కడో ఏదో జరిగిందని కాంగ్రెస్ నాయకులు ర్యాలీలు తీసుకుంటూ ఫోటోలకు పోజులు ఇవ్వడం సిగ్గు చేటని అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాజపేట బీసీ మోర్చా మండల అధ్యక్షుడు కాకల నవీన్ విలేకరులతో మాట్లాడుతూ...రాజపేట మండల విద్యార్థులపై, ప్రజల భవిష్యత్తుపై చిత్తశుద్ధి చూపించండి, నరేంద్ర మోదీ ఏదో చేశారంటూ, ఢిల్లీలో ఏం జరిగిందో కూడా స్పష్టత లేకుండా కేవలం పేపర్ల ప్రకటనలు, డీజేలు, ర్యాలీల పేరుతో కాంగ్రెస్ నాయకులు హంగామా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఢిల్లీ విద్యార్థుల కోసం పోరాడుతున్నామని గప్పాలు పలికే కాంగ్రెస్ నాయకులు, రాజపేటలో ప్రభుత్వ జూనియర్.. డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని ఆలోచన స్థానిక ఎమ్మెల్యేకు లేదా అని అన్నారు. రాజపేట మండలంలో పేద విద్యార్థులు పడుతున్న తిప్పలు రాజపేట మండల కాంగ్రెస్ నాయకులకు కనపడకపోవడం శోచనీయం అని అన్నారు. టిఆర్ఎస్ పదేండ్ల పాలనలో, ?కాంగ్రెస్ మూడేండ్ల పాలనలో రాజపేట మండలంలో ప్రభుత్వ కాలేజీ ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులను నేను అడుగుతున్న ?రాజపేట మండలంలో పేద విద్యార్థులు చదువుకోవడానికి ఒక ప్రభుత్వ జూనియర్ కాలేజీ కానీ, డిగ్రీ కాలేజీ కానీ ఏర్పాటు చేయాలని టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నాయకులు ఎప్పుడైనా ఒక్క ర్యాలీ అయినా తీసారా? కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సరైనా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయక రాజపేట మండలంలో ఉన్న ఏకైక ప్రైవేట్ కాలేజీ కూడా మూతపడింది. దీంతో ఇక్కడి విద్యార్థులు పై చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లలేక, చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది. రాజపేటలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదా అని అన్నారు. ?వైద్యం ఏది? రాజపేట ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి మరీ ఘోరంగా తయారైంది. ఆపద, అత్యవసర సమయంలో ప్రజలు ఆసుపత్రికి వెళ్తే ప్రభుత్వ ఆసుపత్రిలో స్పందించే డాక్టర్లు ఉండరు. కనీస వైద్య సదుపాయాలు కరువయ్యాయి. ప్రజా ఆరోగ్యం పడకేస్తే దానిపై స్పందించే సమయం కాంగ్రెస్ నాయకులకు ఉండదు కానీ, ఢిల్లీ రాజకీయాల కోసం ర్యాలీలు తీయడానికి మాత్రం



సమయం సమృద్ధిగా ఉంటుంది! ?రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధిపై దృష్టి పెట్టండి! ?ఢిల్లీ గురించి ఊదరగొట్టడం, పత్రికా ప్రకటనల కోసం పోజులు ఇవ్వడం ప్రజా సంక్షేమం అనిపించుకోదు. అది కేవలం చవకబారు రాజకీయం మాత్రమే! ?దయచేసి ఇప్పటికైనా మీ రాజకీయ నాటకాలు బంద్ చేయండి. నిజమైన చిత్తశుద్ధి ఉంటే, రాజపేట మండల విద్యార్థుల భవిష్యత్తు కోసం, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం పని చేయండి. రాజపేటకు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు మంజూరు చేయించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయి డాక్టర్లను, మెరుగైన వైద్య సౌకర్యాలను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేసారు.

# శాండ్‌విచ్, నాచోస్... ఈ వంటకాలకు పేర్లు ఎలా వచ్చాయో తెలుసా?

మనం నిత్యం ఆస్వాదించే అనేక ఆహార పదార్థాల పేర్ల వెనుక ఆసక్తికరమైన చరిత్రలు దాగి ఉన్నాయి. శాండ్‌విచ్, నాచోస్, పిజ్జా వంటి ఎంతో ప్రజాదరణ పొందిన వంటకాలకు నిజమైన వ్యక్తుల పేర్లే నామకరణం చేశారనే విషయం మనలో చాలామందికి తెలియదు. రుచితో పాటు ఈ వంటకాలు తమ వెనుక ఉన్న వ్యక్తుల కథలను, చారిత్రక సందర్భాలను నేటికీ గుర్తుచేస్తున్నాయి. ఈ జాబితాలో ప్రధానంగా చెప్పుకోవాల్సింది 'శాండ్‌విచ్' గురించి. 18వ శతాబ్దంలో ఇంగ్లండ్‌కు చెందిన 4వ 'ఎర్ల్ ఆఫ్ శాండ్‌విచ్' జాన్ మాంటెగూ, పేకాట ఆడుతున్న సమయంలో సమయం వృథా కాకుండా ఉండేందుకు రెండు బ్రెడ్ ముక్కల మధ్య మాంసం ఉంచి భుజించేవారు. అలా ఆయన పేరు మీదుగానే 'శాండ్‌విచ్' అనే పదం వాడుకలోకి వచ్చింది. అదేవిధంగా, 1943లో మెక్సికోలో ఇగ్నాసియో "నాచో" అనయ అనే రెస్టారెంట్ మేనేజర్, వంటగదిని మూసివేసిన సమయంలో వచ్చిన అమెరికన్ అతిథుల కోసం టోర్టిల్లా చిప్స్, చీజ్, మిరపకాయలతో అప్పటికప్పుడు ఒక వంటకాన్ని సిద్ధం చేశారు. అదే కాలక్రమేణా ప్రపంచ ప్రసిద్ధి చెందిన 'నాచోస్'గా రూపాంతరం చెందింది. ఇటలీ రాణి మార్గరీటా ఆఫ్ సవోయ్ గౌరవార్థం 1889లో చెఫ్ రఫెల్ ఎస్పోసిటో టమాటా, మొజారెల్లా, తులసి ఆకులతో ఇటాలియన్ జెండా రంగులను ప్రతిబింబించేలా ఒక పిజ్జాను తయారుచేశారు. అది రాణిని ఎంతగానో మెప్పించడంతో, దానికి 'పిజ్జా మార్గరీటా' అని పేరు పెట్టారు. అలాగే, 1924లో సీజర్ కార్డిని అనే రెస్టారెంట్ యజమాని సెలవుల రద్దీ సమయంలో అందుబాటులో ఉన్న పరిమిత పదార్థాలతోనే వినూత్నంగా 'సీజర్ సలాడ్'ను రూపొందించారు. 19వ శతాబ్దం చివరలో డెల్మోనికోస్ రెస్టారెంట్‌లో ఒక ప్రత్యేక వంటకాన్ని ఆర్డర్ చేసిన న్యూయార్క్‌కు చెందిన ప్రముఖ స్టాక్ బ్రోకర్ లెగ్రాండ్ బెనడిక్ట్ పేరు మీద 'ఎగ్స్ బెనడిక్ట్' అనే పేరు స్థిరపడింది. ఇక ఆస్ట్రేలియన్ ఒపెరా గాయని డేమ్ నెల్లీ మెల్బా గౌరవార్థం, ప్రఖ్యాత ఫ్రెంచ్ చెఫ్ అగస్టే ఎస్కోఫియర్ పీచెస్, వెనీలా ఐస్ క్రీమ్, రాస్ప్బెర్రీ సాస్‌తో 'పీచ్ మెల్బా' అనే డెజర్ట్‌ను సృష్టించారు. వీటితో పాటు రష్యన్ బాలేరినా అన్నా పావ్లోవా పేరు మీద 'పావ్లోవా' డెజర్ట్, డ్యూక్ ఆఫ్ వెల్లింగ్టన్ గౌరవార్థం 'బీఫ్ వెల్లింగ్టన్' వంటి వంటకాలు కూడా ఈ జాబితాలో చోటు సంపాదించుకున్నాయి.



# గడువుకు రెండేళ్ల ముందే.. బంగ్లాదేశ్ అధ్యక్షుడు రాజీనామా

పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ఆ దేశాధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ తన పదవికి రాజీనామా చేశారు. ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మరో రెండేళ్ల సమయం ఉండగానే ఆయన ఈ కీలక నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే, అనారోగ్య కారణాల వల్లనే ఆయన పదవి నుంచి తప్పుకున్నారని స్థానిక మీడియా వెల్లడించింది. ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వంతో విభేదాలు, మాజీ ప్రధాని షేక్ హసీనాతో ఉన్న సన్నిహిత సంబంధాలే ఈ రాజీనామాకు ప్రధాన కారణాలని తెలుస్తోంది. 2024లో విద్యార్థి ఉద్యమం నేపథ్యంలో అధికారాన్ని కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనా, డిసెంబర్‌లో స్వదేశానికి తిరిగి వస్తానని ఇటీవలే ప్రకటించారు. ఈ ప్రకటన వెలువడిన కొద్ది రోజులకే అధ్యక్షుడు రాజీనామా చేయడం గమనార్హం. 2023లో షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ మద్దతుతో షహబుద్దీన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత, ఆ నాటి పాలనకు సంబంధించి కీలక రాజ్యాంగ పదవిలో కొనసాగుతున్న చివరి వ్యక్తి ఆయనే. ఆయన పదవీకాలం 2028 ఏప్రిల్ వరకు ఉన్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ముందుగానే తప్పుకోవాలని నిర్ణయించుకున్నారు. షేక్ హసీనా పదవీచ్యుతురాలైనప్పటి నుంచి షహబుద్దీన్ అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని భావిస్తున్నట్లు గతంలోనే సంకేతాలిచ్చారు. తాజాగా ఆయన రాజీనామా చేయడంతో, బంగ్లాదేశ్ రాజ్యాంగ నిబంధనల ప్రకారం పార్లమెంట్ స్పీకర్ హఫీజుద్దీన్ అహ్మద్ తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.